

మిషన్ మోడ్‌లో మున్సిపాలిటీల అభివృద్ధి: మంత్రి నారాయణ

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



నేనే పెద్ద ట్రెండింగ్ స్టార్: మల్లారెడ్డి

ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 22 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 బుధవారం 18-03-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### మళ్లీ పెట్టుబడుల జోరు పెంచుతాం..

## 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

### గత ప్రభుత్వం ఏపీఈడీబీని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది

- రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే ఏకైక లక్ష్యంగా పనిచేయాలని, ఒప్పందాలకే పరిమితం కాకుండా పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చేలా కృషి చేయాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.
- మంగళగిరి సమీపంలోని చినకాకాని మయూరి టెక్ పార్క్‌లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని ఆయన ఇవాళ ప్రారంభించారు.



రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే ఏకైక లక్ష్యంగా పనిచేయాలని, ఒప్పందాలకే పరిమితం కాకుండా పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చేలా కృషి చేయాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మిగతా 2లో

### పార్లమెంట్ మెట్లపై టీ, పకోడీ.. రాహుల్ గాంధీకి ఆ మాత్రం తెలియదా



ప్రధాని మోదీని, బీజేపీని వ్యతిరేకించే క్రమంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశాన్ని అపఖ్యాతి పాలు చేస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు.

ఇటీవల రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రధాని మోదీని, బీజేపీని వ్యతిరేకించే క్రమంలో కాంగ్రెస్ నేత మిగతా 2లో

### ఓటమిని ఒప్పకోలేక

## దొంగ ఏడుపులు ఏడవలేదా?

### నేటి రాజకీయాలు అలా లేవు..

- జగన్ కు ధైర్యం ఉంటే.. సీఈసీపై పెట్టే అభిశంసనకు మద్దతు ఇవ్వాలని, అందుకు వైసీపీ ఎంపీలంతా సంతకాలు పెట్టాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు.
- మంగళవారం విజయనగరం జిల్లా జామిలో పర్యటించిన ఆమె.. జగన్ పై విమర్శలు గుప్పించారు.



జగన్ కు ధైర్యం ఉంటే.. సీఈసీపై పెట్టే అభిశంసనకు మద్దతు ఇవ్వాలని, అందుకు వైసీపీ ఎంపీలంతా సంతకాలు పెట్టాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు.మంగళవారం మిగతా 2లో

### న్యాయానికి ముసుగేసి.. వాస్తవాలు దాచేసి..



- చంద్రబాబు కోసమే సునీత ఆరాటం
- ఆధారాలతో సహా నిలదీసిన వైఎస్ అవినాష్‌రెడ్డి
- వివేకా లేఖను బయట పెట్టకపోవడం నేరం కాదా?
- హంతకుడు దస్తగిరి బెయిల్ రద్దుకు ఎందుకు పట్టుబట్టడం లేదు?

మాజీ మంత్రి వైఎస్.వివేకానంద రెడ్డి హత్య కేసులో వాస్తవాలను పక్కదోవ పట్టించి, చంద్రబాబుకు రాజకీయ లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా విచారణ సాగుతోందని వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ కేసులో సునీత అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని, సీబీఐ విచారణలో ఉన్న లొసుగులను ఆధారాలతో సహా ఎండగట్టారు. 'హత్య చేశానని ఒప్పుకున్న దస్తగిరికి మిగతా 2లో

### గ్యాస్ సిలిండర్లు అర్హులైన వారికి

## చేరేలా చూడాలి

### ఎల్పీజీ డెలివరీలపై ఆందోళన వద్దు : సీఎం చంద్రబాబు

### దివ్యాంగులకు చంద్రబాబు ఉగాది కానుక

### వెంట వచ్చే సహాయకులకు ఛార్జీల్లో 50 శాతం రాయితీ

- రాష్ట్రమంతటా దివ్యాంగులకు ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం
- 40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు పథకం వర్తింపు
- రాష్ట్రంలో ఎల్పీజీ సిలిండర్ల లభ్యత, డెలివరీలపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు
- గ్యాస్ సరఫరా అంశంపై మంగళవారం ఆర్టీజీఎస్ నుంచి సీఎస్ సాయిప్రసాద్, వివిధశాఖల ఉన్నత అధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.
- ప్రస్తుతం రాష్ట్రంలో 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలున్నట్లు తెలిపారు.
- 4 నుంచి 21 వర్గాల ని దివ్యాంగులకు 'దివ్యాంగ శక్తి' విస్తరణ
- 12.76 లక్షల మంది దివ్యాంగులు, సహాయకులకు లబ్ధి
- ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.207 కోట్ల వ్యయం
- ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేల చేతుల మీదుగా పథకానికి శ్రీకారం



రాష్ట్రంలో ఎల్పీజీ సిలిండర్ల లభ్యత, డెలివరీలపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరా అంశంపై మంగళవారం ఆర్టీజీఎస్ నుంచి సీఎస్ సాయిప్రసాద్, వివిధశాఖల ఉన్నత అధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ అధికా రులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలున్నట్లు తెలిపారు. త్వరలోనే మరికొన్ని మెట్రిక్ టన్నుల గ్యాస్ అందుబాటులోకి రాబోతోందన్నారు. ఇప్పటికి మిగతా 2లో

### ఎస్ఐఆర్.. బీజేపీ తెచ్చిన పథకం కాదు: ఏపీ బీజేపీ చీఫ్



- ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) అనేది ప్రతి ఏటా జరిగే నిరంతర ప్రక్రియ అని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ స్పష్టం చేశారు.
- కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాల తొలగింపు ప్రక్రియ జరుగుతూ ఉంటుందన్నారు.
- ఎస్ఐఆర్ అనేది బీజేపీ లేదా కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన పథకం కాదని తెలిపారు.

ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) అనేది ప్రతి ఏటా జరిగే నిరంతర ప్రక్రియ అని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ స్పష్టం చేశారు. కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాల తొలగింపు ప్రక్రియ జరుగుతూ ఉంటుందన్నారు. మిగతా 2లో

### మాకు ఎలాంటి సాయం అవసరం లేదు!



- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి.

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. హార్ముజ్ జలసంధి భద్రతపై స్పందిస్తూ, మిగతా 2లో

### నేను చావలేదు...మరో వీడియో రిలీజ్ చేసిన నెతన్యాహు



- 15 రోజులకు పైగా ఈ మూడు దేశాలు తలపడుతున్నాయి. ఇజ్రాయెల్ అలాగే అమెరికా రెండు కలిసి యుద్ధం చేసినప్పటికీ ఇరాన్ ఏ మాత్రం తగ్గడం లేదు.

ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా మధ్య యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 15 రోజులకు పైగా ఈ మూడు దేశాలు తలపడుతున్నాయి. ఇజ్రాయెల్ అలాగే మిగతా 2లో

### సహాయం చేస్తాం.. కానీ డబ్బులు కావాలి: జెలెన్స్కీ



- పశ్చిమాసియా యుద్ధంలో అమెరికా,ఇజ్రాయెల్‌ను ఇరాన్‌కు చెందిన షాహెద్ డ్రోన్లు ముప్పుతిప్పలు పెడుతున్నాయి.

ఇరాన్ ప్రయోగిస్తున్న షాహెద్ డ్రోన్లను కూల్చివేయడానికి అమెరికా ఉక్కిరిబిక్కిరవుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో షాహెద్ డ్రోన్ల కూల్చివేతకు సాంకేతికంగా సహాయం మిగతా 2లో

### ఎంపీ పదవికి పుట్టా మహేష్ యాదవ్ అనర్హుడు



- ఆయనతో తక్షణమే లోక్‌సభకు రాజీనామా చేయించాలి
- వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున
- షోకాజ్ నోటీసుల పేరుతో కాలయాపన తగదు
- నిందితుణ్ని డ్రగ్స్ కేసు నుంచి కాపాడే కుట్ర
- డ్రగ్స్ నియంత్రణలో చంద్రబాబుకి చిత్తశుద్ధి లేదు

డ్రగ్స్ వాడినట్టు అన్ని టెస్టుల్లోనూ పోలీసులకు దొరికిపోయిన టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌తో తక్షణం మిగతా 2లో

### చంద్రబాబు మైండ్‌సెట్ వల్లే రాష్ట్రంలో

## ఇన్ని అరాచకాలు

- కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- పార్లమెంట్ చరిత్రలోనే డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ మొదటి ఎంపీ టీడీపీకి చెందిన పుట్టా మహేశ్ అని విమర్శించారు.
- ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే రాష్ట్రంలో డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతోందని మండిపడ్డారు.
- బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు పట్టుబడినప్పుడు కూడా ప్రభుత్వం మౌనంగా ని ఉండిపోయిందని జగన్ దుయ్యబట్టారు.
- గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు.
- మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేటీ అయ్యారు.

**గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్: వైఎస్ జగన్**

**ప్రజలకు ఇచ్చిన మాటను ఎప్పుడూ వదిలి పెట్టలేదు.**

**పుట్టా మహేశ్ డ్రగ్స్ వ్యవహారం.. చంద్రబాబుపై జగన్ ఫైర్**



కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంట్ చరిత్రలోనే డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ మొదటి ఎంపీ టీడీపీకి చెందిన పుట్టా మహేశ్ అని విమర్శించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడు తున్న వారిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే రాష్ట్రంలో డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతోందని మండిపడ్డారు.బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు పట్టుబడినప్పుడు కూడా మిగతా 2లో

### ఖరీఫ్ ప్రారంభానికి ముందే ఓ అండ్ ఎం పనులు



- మే 15 నాటికి నిర్వహణ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని మంత్రి నిమ్మల ఆదేశం.
- వచ్చే ఖరీఫ్ ప్రారంభానికి ముందే అంటే మే 15వ తేదీ నాటికి ఓ అండ్ ఎం పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు.

మే 15 నాటికి నిర్వహణ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని మంత్రి నిమ్మల ఆదేశం.వచ్చే ఖరీఫ్ ప్రారంభానికి మిగతా 2లో

## మాకు ఎలాంటి సాయం అవసరం లేదు!

హార్మూజ్ జలసంధిని రక్షించుకోవడానికి అమెరికాకు ఎలాంటి సహాయం అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు."మాకు ఎవరి సహాయం అవసరం లేదు. ప్రపంచంలో మాదే అత్యంత శక్తివంతమైన దేశం" అని ట్రంప్ ధైర్యంగా వ్యాఖ్యానించారు. అమెరికా సైనిక సామర్థ్యం, నౌకాదళ బలం, సాంకేతిక శక్తి ప్రపంచంలో ఎవరికీ సరితూగదని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో హార్మూజ్ జలసంధి ప్రాధాన్యం మరింత పెరిగింది. ప్రపంచ చమురు రవాణాలో కీలక మార్గంగా ఉన్న ఈ జలసంధిపై భద్రతా అంశాలు అంతర్జాతీయంగా చర్చకు వస్తున్నాయి.ట్రంప్ వ్యాఖ్యలు అమెరికా స్వయం సమర్థతను ప్రతిబింబిస్తున్నప్పటికీ, అంతర్జాతీయ సహకారం అవసరం లేదనే సందేశాన్ని కూడా ఇస్తున్నాయి. ఈ వ్యాఖ్యలపై కొన్ని దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, మరికొన్ని దేశాలు అమెరికా ధైర్యవంతమైన వైఖరిని సమర్థిస్తున్నాయి.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. హార్మూజ్ జలసంధి భద్రతపై స్పందిస్తూ, హార్మూజ్ జలసంధిని రక్షించుకోవడానికి అమెరికాకు ఎలాంటి సహాయం అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

## నేను చావలేదు...మరో వీడియో రిలీజ్ చేసిన నెతన్యాహు

అమెరికా రెండు కలిసి యుద్ధం చేసినప్పటికీ ఇరాన్ ఏ మాత్రం తగ్గడం లేదు.ఖమేనీని పోగొట్టుకున్న ఇరాన్, రెట్టింపు ఉత్సాహంతో దూసుకు వస్తోంది. అయితే ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మృతి చెందినట్లు ఇరాన్ ప్రచారం చేసింది. తమ దాడుల నేపథ్యంలో ఇప్పటికే మరణించాడు అని పేర్కొంది.ఇరాన్ ప్రచారం చేసిన నేపథ్యంలో అందరూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మృతి చెంది ఉంటాడని అనుకున్నారు. అయితే, ఆ వార్తలను ఖండిస్తూ ఇటీవల కాఫీ తాగుతున్న వీడియోను నెతన్యాహు స్వయంగా రిలీజ్ చేశారు. కానీ అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ జనరేటర్ వీడియో కావచ్చని గ్రోక్ పేర్కొంది. దీంతో తాజాగా మరో వీడియోను కూడా షేర్ చేశాడు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు.జెరూసలెం ప్రాంతంలో స్థానికులతో ముచ్చటిస్తూ ఈ వీడియోలో కనిపించారు నెతన్యాహు. అయితే ఇది కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా క్రియేట్ చేసిన వీడియో అని సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలైంది. ఈ వీడియోలో నెతన్యాహు వేలికి ఉంగరం ఓ సారి ఉన్నట్లు... మరొకసారి లేనట్లు కనిపిస్తోందని కామెంట్లు పెడుతున్నారు. మరి దీనిపై ఇజ్రాయెల్ ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి.

## సహాయం చేస్తాం.. కానీ డబ్బులు కావాలి: జెలెన్‌స్కీ

అందేజేస్తామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు.అయితే దానికి ప్రతిగా తమకు డబ్బులివ్వాలని కోరారు.పశ్చిమాసియా యుద్ధంలో అమెరికా,ఇజ్రాయెల్‌ను ఇరాన్‌కు చెందిన షాహిద్ డ్రోన్లు ముప్పుతిప్పలు పెడుతున్నాయి. 30విఖర్చుతో ఇరాన్ తయారు చేసిన డ్రోన్లను కూల్చడానికి అమెరికా దాదాపు 3.7 వి మిలియన్లు ఖర్చు చేయాల్సివస్తుంది. దీంతో ఉక్రెయిన్ సొంతంగా తయారు చేసిన అతితక్కువ ఖరీదైన డ్రోన్లతో వీటిని అడ్డుకుంది. ఈ నేపథ్యంలో టెహ్రాన్ ఈ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ శత్రు దేశాలకు సహకరిస్తోన్న ఉక్రెయిన్ పై నేరుగా దాడి చేస్తామని హెచ్చరించింది. అమెరికాతో చేతులు కలిపి తమకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ఇరాన్ ఆరోపిస్తోంది.కాగా ఈ అంశంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందించారు. ఇరాన్‌ను డ్రోన్ దాడులను ఎదుర్కొవడానికి కావాల్సిన సహాయం చేస్తామని దానికి ప్రతీగా తమకు తగిన మొత్తంలో డబ్బులివ్వాలని కోరారు. ఈనేపథ్యంలోనే డ్రోన్ దాడులు వాటిని ఎలా ఎదుర్కొవాలే అనే అంశం అంచనా వేయడానికి మూడు నిపుణుల బృందాలను పశ్చిమాసియా దేశాలకు పంపారు. అయితే తాము ఇరాన్‌తో యుద్ధం చేయడం లేదని ఇప్పుడు తమ దేశానికి డబ్బు అవసరం కనుక సాంకేతిక సాయం చేస్తున్నామని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు.

## న్యాయానికి ముసుగేసి.. వాస్తవాలు దాచేసి..

సునీత మద్దతుగా నిలబడటం వెనుక మర్మమేంటని ప్రశ్నించారు. దస్తగిరి బెయిల్ రద్దు చేయాలని మేము కోర్టును కోరితే, ఆమె మాత్రం లూథ్రా వంటి ఖరీదైన న్యాయవాదులను పెట్టి అతడికి అండగా ఎలా నిలబడతారని నిలదీశారు. హత్య జరిగిన వెంటనే వివేకానంద రాసిన లేఖ గురించి పీఏ కృష్ణారెడ్డి ద్వారా సమాచారం అందినప్పటికీ, పోలీసులు వచ్చే వరకు ఆ లేఖను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. సీబీఐ ముందు సునీత ఒకసారి లేఖ గురించి తెలుసునని, మరోసారి తెలియదని పరస్పర విరుద్ధ ప్రకటనలు చేశారని... ఇలా స్టేట్‌మెంట్లు మార్చడం వెనుక ఉద్దేశం ఏంటి? లేఖను దాచిపెట్టడం నేరం కాదా? అందులో ఉన్న నిజాన్ని ఎందుకు తొక్కిపెట్టారో సమాధానం చెప్పాలన్నారు. మరోవైపు వివేకానందరెడ్డి గారి రెండో భార్య షమీమ్, ఆమె కుమారుడికి ఆస్తిలో వాటా వెళ్తుందనే భయంతో ఈ హత్య జరిగి ఉండవచ్చన్న అవినాష్ రెడ్డి... ఇది 'మర్డర్ ఫర్ గెయిన్' (ఆస్తి కోసం జరిగిన హత్య) కోణం కాదా? ఈ విషయాలపై దర్యాప్తు చేయాలని సునీత ఎందుకు కోరడం లేదని నిలదీశారు. షమీమ్ కుమారుడికి డీఎన్ఏ టెస్ట్ చేయించే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు.

## ఎస్ఐఆర్.. బీజేపీ తెచ్చిన పథకం కాదు: ఏపీ బీజేపీ చీఫ్

విజయవాడలో ఎస్ఐఆర్‌పై ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ చీఫ్ పి.వి.ఎన్.మాధవ్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ అనేది బీజేపీ లేదా కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన పథకం కాదని తెలిపారు. ఇది 2002 నుండి అమల్లో ఉందని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా ఇది జరిగిందని వివరించారు. ఈసారి ఆధునిక టెక్నాలజీ వినియోగించడం వల్ల ఓటర్ల జాబితాలో అనర్హుల తొలగింపు ప్రక్రియ పారదర్శకతతో జరుగుతోందని చెప్పారు.బిహార్ ఎన్నికల సమయంలో దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరిగిందని గుర్తు చేశారు. ప్రతిపక్షాలు దీనిపై అనవసర రాద్ధాంతం చేశాయని చెప్పుకొచ్చారు. పార్లమెంటులో ఈ అంశంపై స్పష్టతనిస్తూ ప్రతిపక్షాల విమర్శలను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తిప్పికొట్టారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఎస్ఐఆర్‌పై చర్చించామన్నారు. న్యూఢిల్లీలోని ఎలక్షన్ కమిషనర్ కార్యాలయం ముందు గత మూడు రోజులుగా ధర్నా జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే నాలుగు రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ పూర్తయిందని.. మరో 22 రాష్ట్రాల్లో ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ మహత్తర కార్యక్రమం ప్రారంభం కాబోతుందని చెప్పారు.

## ఎంపీ పదవికి పుట్టా మహేష్ యాదవ్ అనర్హుడు

లోక్‌సభకు రాజీనామా చేయించాలని బాపట్ల జిల్లా వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున డిమాండ్ చేశారు. డ్రగ్స్ టెస్టులో ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినా పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా షోకాజ్ నోటీసుల పేరుతో చంద్రబాబు టైంపాస్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మరోవైపు ఈ కేసు నుంచి ఆయన్ను తప్పించడానికి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో సీఎం చంద్రబాబు హాట్‌లైన్‌లో చర్చలు జరుపుతున్నారని ఆరోపించారు. వైయస్సార్‌సీపీ నాయకులు కోడిని కోసుకుని విందులు చేసుకున్నందుకే అరెస్టులు చేసి నడి వీధుల్లో నడిపించిన చంద్రబాబుకి, డ్రగ్స్ వాడటం తప్పుగా కనిపించలేదా అని నిలదీశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపీని మారుస్తానని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు దేశంలో డ్రగ్స్, గంజాయి, కల్తీ మద్యానికి రాష్ట్రాన్ని కేరాఫ్‌గా మార్చాడని ధ్వజమెత్తారు.

## ఖరీఫ్ ప్రారంభానికి ముందే ఓ అండ్ ఎం పనులు

ముందే అంటే మే 15వ తేదీ నాటికి ఓ అండ్ ఎం పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు. మంగళవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఓ అండ్ ఎం పనుల పై ఇరిగేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్ని వేల కోట్లు ఖర్చుపెట్టి ఇరిగేషన్ పనులు చేసినా, నిర్వహణ సరిగా లేకపోతే, అంటే ఓ అండ్ ఎం పనులు ఏటా చేయకపోతే బూడిదలో పోసిన పన్నీరు అవుతుందన్నారు.వందల,వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు నిర్మిస్తే, వైసిపి ప్రభుత్వం మెయింటెన్స్ కూడా లేకుండా గాలికొదిలేసిందని మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వంలో కనీసం కాలువల్లో తట్ట మట్టి తీయకపోగా, షట్టర్లు,డోర్లు, గేట్లకు మరమ్మత్తులు చేయ లేదన్నారు. కనీసం గ్రీజు కూడా పెట్టలేదని చెప్పారు.గత పాలకులు చేసిన తప్పిదాలే మన పాలిట శాపాలయ్యాయని అన్నారు.

## మిషన్ మోడ్‌లో మున్సిపాలిటీల అభివృద్ధి: మంత్రి నారాయణ

గాజువాకలో మంత్రి నారాయణ మంగళవారం ఉదయం పర్యటించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గాజువాక జోన్‌లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను పరిశీలించారు. అలాగే 76వ వార్డులోని హెచ్‌బీ కాలనీలో అల్లూరి సీతారామరాజు పార్క్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. నగరంలో డంపింగ్ యార్డు అవసరం లేకుండా ఎప్పటికప్పుడు చెత్తను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు తరలిస్తున్నామని తెలిపారు. గాజువాకలో 4.75 ఎకరాల విస్తీర్ణంలో అన్ని రకాల వసతులతో పార్క్‌ను ప్రారంభించామని చెప్పారు.గత ప్రభుత్వం మున్సిపల్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మంత్రి విమర్శించారు.

## నేనే పెద్ద ట్రెండింగ్ స్టార్: మల్లారెడ్డి

ఎక్కడున్నా తనదైన పంచ్ డైలాగులతో నవ్వులు పూయించే అలవాటున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి... నేడు బడ్జెట్ సమావేశాల వేళ కూడా అదే జోష్‌ను కొనసాగించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో తనకున్న క్రేజ్ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి."అసలు సోషల్ మీడియాను ప్రమోట్ చేస్తోంది నేనే.. ఇప్పుడు నేనే పెద్ద ట్రెండింగ్ స్టార్‌ను" అంటూ మల్లారెడ్డి నవ్వులు పూయించారు. ఇక సినిమాల్లో నటించే అవకాశం గురించి అడిగిన ప్రశ్నకు ఆయన అదిరిపోయే సమాధానం ఇచ్చారు. "నాకు ఒకరు సినిమా అవకాశం ఇవ్వడం ఏంటి..? నేనే ఒక పెద్ద స్టార్‌ను" అని అన్నారు. ఒకవేళ సినిమా చేయాలనిపిస్తే ఎవరి కోసమో వేచి చూడనని, అవసరమైతే తన సినిమాను తానే సొంతంగా తీస్తానని చెప్పారు.

# గ్యాస్ సిలిండర్లు అర్హులైన వారికి చేరేలా చూడాలి

రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని సీఎం స్పష్టం చేశారు.కాగా.. ఆస్పత్రులు, హాస్టళ్లు, ఆలయాలకు గ్యాస్ సరఫరా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తక్షణమే ప్రజలకు గ్యాస్ అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈకేవైసీ, ఓటీపీల ద్వారా గ్యాస్ సిలిండర్లు అర్హులైన వారికి చేరేలా చూడాలని, ఇందులో ఎలాంటి డైవర్షన్లు ఉండకూడదని ఆదేశించారు. అలాగే రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్స్ లభ్యత కూడా పెరిగేలా చూడాలన్నారు. గ్యాస్ కంపెనీలు స్వల్పకాలికంగా ఉత్పత్తి పెంపు, మెరుగైన పంపిణీ జరిగేలా చూడాలన్నారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ మరింత విస్తరించే అంశంపై దృష్టి సారించాలని సూచించారు. ఏపీలోని కేజీ బేసిన్ సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, అలాగే సీఎన్జీ, పీఎన్జీల వినియోగం గరిష్ఠంగా పెంచేందుకు ఉన్న అవకాశాలను కూడా పరిశీలించాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.రాష్ట్రంలోని దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఉగాది కానుకను ప్రకటించింది. వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం మంగళగిరిలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. గతేడాది డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీని ప్రభుత్వం ఇప్పుడు నెరవేరుస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాజరుకానున్నారు.ఈ పథకం ద్వారా 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న దివ్యాంగులు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. వారితో పాటు ప్రయాణించే సహాయకులకు టిక్కెట్‌లో 50 శాతం రాయితీ లభిస్తుంది. గతంలో పరిమిత వర్గాలకే వర్తించిన ఈ సౌకర్యాన్ని ఇప్పుడు 4 నుంచి 21 కేటగిరీల దివ్యాంగులకు విస్తరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 11.16 లక్షల మంది దివ్యాంగులు, వారి సహాయకులతో కలిపి మొత్తం 12.76 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. పథకం అమలు కోసం ప్రభుత్వం ఏటా రూ.207 కోట్లను ఆర్టీసీకి చెల్లించనుంది. మహిళల కోసం ఉద్దేశించిన 'స్త్రీ శక్తి' బస్సుల్లో కూడా దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.మంగళగిరిలో పథకాన్ని ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్, మాధవ్ తదితరులు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణిస్తారు. ప్రయాణం ముగిశాక ముఖ్యమంత్రి వారి కోసం ప్రత్యేకంగా ఆత్మీయ విందు ఏర్పాటు చేయనున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ స్థానిక ఎమ్మెల్యేలు 'దివ్యాంగ శక్తి' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. వారు కూడా దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, అనంతరం వారితో కలిసి భోజనం చేస్తారు.ఇప్పటికే ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం విజయవంతంగా కొనసాగుతోందని, ఈ పథకం ద్వారా మహిళలు ఇప్పటివరకు 52 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేశారని ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం కోసం రూ. 1,826 కోట్లకు పైగా ఖర్చును భరిస్తున్నట్లు పేర్కొంది. ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' ద్వారా మరో కీలక వర్గానికి భరోసా కల్పిస్తోంది.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుక ప్రకటించింది. ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకానికి బుధవారం అమరావతిలో శ్రీకారం చుడతారు. అలాగే ప్రతీ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే దివ్యాంగ శక్తిని ప్రారంభించనున్నాను. ఈ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందని మరోసారి నిరూపించింది. గతేడాది డిసెంబర్ 3న నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మాటిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఈరోజు ఆ మాట నిలబెట్టుకున్నారు. ప్రస్తుతం 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు, 100 శాతం కంటి చూపు కోల్పోయిన వాళ్లకు, 100 శాతం మూగ, చెవిటి వారికి, అలాగే 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న మానసిక దివ్యాంగులు మాత్రమే ఏపీఎస్ ఆర్టీసీ సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో వీరికి 50 శాతం రాయితీ లభిస్తోంది. 100 శాతం అంధత్వం, మానసిక వైకల్యం ఉన్నవారితో వచ్చే సహాయకులకు 50 శాతం రాయితీ లభిస్తోంది. అయితే 'దివ్యాంగ శక్తి' పథకం కింద దివ్యాంగులకు పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. 40 శాతం, లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు అందరికీ స్త్రీశక్తి పథకం కింద వర్తించే బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. అంటే దివ్యాంగులు ఇకపై సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఒక్క రూపాయి కూడా ఛార్జీ లేకుండా రాష్ట్రమంతా ప్రయాణం చేసే వెసులుబాటు లభించింది. అంతేకాదు, వారితో పాటు వచ్చే సహాయకులకు ఈ బస్సుల్లో 50 శాతం రాయితీ లభిస్తుంది. ఇప్పటివరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండేది. ఇకపై 21 వర్గాల దివ్యాంగులకు ఈ సౌకర్యాన్ని విస్తరించింది. శారీరక-మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, పార్కిన్సన్స్, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుంది. ప్రస్తుతం 1.71 లక్షల దివ్యాంగులకే లబ్ధి చేకూరుతుండగా... పథకం విస్తరణతో ఇకపై 11.16 లక్షల మంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగుతుంది. వీరిలో పురుషులు 6.86 లక్షల మంది ఉన్నారు. అలాగే ఇప్పటివరకు 33,800 మంది సహాయకులకే రాయితీ లభిస్తుండగా... ఇకపై 1.60 లక్షల మంది సహాయకులకు 50 శాతం రాయితీ లభించనుంది. దీంతో ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందే మొత్తం లబ్దిదారుల సంఖ్య 2.05 లక్షల నుంచి 12.76 లక్షలకు పెరిగనుంది. ఈరోజు నుంచి స్త్రీ శక్తి పథకం వర్తించే 7,264 బస్సుల్లో దివ్యాంగులు కూడా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఏపీఎస్ ఆర్టీసీలో సుమారు 73 శాతం బస్సులకు ఈ పథకాన్ని వర్తింప చేశారు. ఇప్పటికే దివ్యాంగులు, వారి సహాయకులకు 3 సంవత్సరాల కాలానికి ఇచ్చిన పాసులు ఈ కొత్త పథకం ద్వారా ఉచిత ప్రయాణం చేసేందుకు ఉపయోగపడతాయి.

# చంద్రబాబు మైండ్‌సెట్ వల్లే రాష్ట్రంలో ఇన్ని అరాచకాలు

ప్రభుత్వం మౌనంగా ఉండిపోయిందని జగన్ దుయ్యబట్టారు. కేవలం డ్రగ్స్ మాత్రమే కాకుండా, మహిళలపై జరుగుతున్న దాడుల విషయంలోనూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. కోనేటి ఆదిమూలం వంటి వారు మహిళలపై లైంగిక దాడులకు పాల్పడినా, కూన రవికుమార్ వంటి వారు వేధింపులకు దిగినా చర్యలు లేవని, కేవలం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఫైర్ అయ్యారు.చంద్రబాబు మైండ్‌సెట్ వల్లే రాష్ట్రంలో ఇన్ని అరాచకాలు జరుగుతున్నాయని జగన్ దుయ్యబట్టారు. తప్పు చేసిన వాళ్లపై చంద్రబాబు చర్యలు తీసుకోలేదని... అందుకే దురాగతాలు పెరుగుతున్నాయని విమర్శించారు. "అమ్మాయిలకు ముద్దైనా పెట్టాలి, కడుపైనా చేయాలి" అని బాలకృష్ణ వ్యాఖ్యలు చేశారని, గతంలో చంద్రబాబు కూడా కొన్ని వ్యాఖ్యలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయ్యాయని, ఇక మిగిలింది కేవలం రెండేళ్లేనని, చివరి ఏడాది ఎన్నికలు జరుగుతాయని జగన్ అన్నారు. ఈ మధ్యలో తాను పాదయాత్ర కూడా చేపడతానని తెలిపారు. 'జగన్ 2.O' లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని, వారి ద్వారానే ప్రజలకు మరింత చేరువవుతామని స్పష్టం చేశారు.గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. వైఎస్ జగన్ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు ఇంఛార్జి చుండూరు రవి, పార్లమెంటు ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ జగన్‌ది మాత్రమే కాదు.. వైఎస్సార్‌సీపీ అంతా కలిసి కట్టుగా నిర్మించుకున్నాం. వైఎస్సార్‌సీపీ విలువలు,విశ్వసనీయత మీద పుట్టింది. అదే పునాదుల మీద కొనసాగుతోంది. గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్.మనం మంచి చేశాం. కాబట్టే ప్రజలతో కలిసి ముందుకెళ్తున్నాం. మన పాలనకు, బాబు పాలనకు మధ్య తేడా ప్రజలు గుర్తించారు. ప్రతి ఇంట్లోనూ ఇదే చర్చ జరుగుతోంది. అవినీతి కోసం మాత్రమే వాళ్లు అధికారంలో ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు. మనం అధికారంలోకి వచ్చినప్పుడు అద్భుతమైన రాష్ట్రాన్ని ఇచ్చినట్లు బాబు బిల్డప్. వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేసి అప్పగించారు. కేవలంలో ఖజానాలో రూ.100కోట్లు మాత్రమే ఉంచారు. తర్వాత కోవిడ్ లాంటి కష్టాలు ఎదుర్కొన్నాం. ఆర్థికంగా ఒత్తిళ్ల మధ్య మన పరిపాలన సాగింది. ప్రజలకు ఇచ్చిన మాటను ఎప్పుడూ వదిలి పెట్టలేదు. దేశ చరిత్రలో జరగని విధంగా హామీలు అమలు చేశాం. ముందుగానే క్యాలండర్ ఇచ్చి హామీలను అమలు చేశాం. బడ్జెట్‌లో క్యాలెండర్ పెట్టి పథకాలు అమలు చేశాం. పేదలను, మధ్యతరగతి ప్రజలను ఆదుకున్నాం. మన హయాంలో రూ.3.31లక్షల కోట్లు అప్పు చేస్తే రూ.2.7లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాలో వేశాం. రెండేళ్లకే చంద్రబాబు కమిటెడ్ అప్పులు.. గ్రాస్ అప్పులు రెండేళ్లకే రూ.3.30లక్షల కోట్లు దాటాయి. చంద్రబాబు హామీలు మోసాలుగా తేలిపోయాయి'అని వైఎస్ జగన్ అన్నారు. 'మన పథకాలన్నీ చంద్రబాబు నాయుడు రద్దు చేశారు. ఈ డబ్బులన్నీ ఎవరి జేబులోకి వెళ్లిపోయాయి. జగన్ ఏం చేయగలిగాడు. బాబు ఎందుకు చేయలేకపోతున్నాడని చర్చిస్తున్నారు. అవినీతికి తావు లేకుండా మనం పథకాలు అమలు చేశాం. ఇప్పుడు దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇదే కొనసాగుతుంది. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు. అమరావతి పనుల్లో తీవ్రమైన అవినీతి. భూములను శెనక్కాయలకు, బెల్లానికి ఇచ్చేస్తున్నారు. ఏపీలో ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. డ్రగ్స్ తీసుకుంటూ టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పట్టుబడ్డారు. పార్లమెంటు చరిత్రలో ద??రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీ ఆయనే. ఇలాంటి వాటిపట్ల చంద్రబాబు వ్యవహరించిన తీరు దారుణం. చంద్రబాబు ఒక పాలకుడిగా వ్యవహరించడం లేదు. కేజీబీవీ మహిళా ప్రిన్సిపల్‌పై వేధింపులకు పాల్పడ్డ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై నో యాక్షన్. మహిళలకు అశ్లీల వీడియో కాల్స్ చేసిన గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మీద నో యాక్షన్. చివరకు మంత్రి సంధ్యారాణి పీఏ మీద నో యాక్షన్. వీడియో, ఫొటోలతో పట్టుబడ్డా నో యాక్షన్. ఆదినారాయణరెడ్డి కొడుకు డ్రగ్స్‌తో పట్టుబడితే నో యాక్షన్. తన కొడుకు స్విమ్మింగ్ పూల్స్ వద్ద తాగుతు, తూలుతూ అమ్మాయిలతో డ్యాన్స్ చేస్తే నో యాక్షన్. చిన్నప్పుడు తాను ఇంతకంటే ఎక్కువే చేశానని బాబు అన్నారు. వీళ్లకు ప్రజలకు మంచి చేయాలన్న మైండ్ సెట్ లేదు. చంద్రబాబుకు ఇక మిగిలింది రెండేళ్లే. చివరి ఏడాది ఎలాగూ ఎన్నికలున్నాయి.

# మళ్లీ పెట్టుబడుల జోరు పెంచుతాం.. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని మయూరి టెక్ పార్క్‌లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని ఆయన ఇవాళ ప్రారంభించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, కార్యాలయాన్ని పరిశీలించారు.అనంతరం ఏపీఈడీబీ అధికారులతో సమావేశమైన లోకేశ్, ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. "యువగళం పాదయాత్రలో యువతకు 20 లక్షల ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాను. జీడీ నెల్లూరులో బజ్జీలు అమ్ముకునే మోహన అనే మహిళ నన్ను కలిసి, ప్రభుత్వ సాయం వద్దని, తన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిస్తే చాలని కోరారు. ప్రజల ఆకాంక్ష ఇదే. అందుకే ఉద్యోగాల కల్పనే మన సింగిల్ పాయింట్ ఎజెండా కావాలి" అని లోకేశ్ ఉద్ఘాటించారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆయన విమర్శించారు.గత టీడీపీ హయాంలో కేవలం 20 నెలల కాలంలోనే దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి తీసుకురాగలిగామని, గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రాన్ని ఎంచుకున్నాయని లోకేశ్ గుర్తుచేశారు. ఆ స్ఫూర్తితో ఇప్పుడు మరింత వేగంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. "నూతన పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ఇప్పటికే కుదిరిన ఒప్పందాలను గ్రౌండింగ్ చేయడం మన ప్రధాన లక్ష్యం. గుర్తించిన 22 క్లస్టర్లలో అధికారులు నిపుణులుగా ఎదగాలి. ఏ ఒక్క ప్రాజెక్ట్ కూడా ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లకుండా చూడాలి" అని ఆయన ఆదేశించారు.రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని, ఈ నెల 23న రెండో స్టీల్ సిటీకి శంకుస్థాపన చేస్తున్నామని లోకేశ్ వెల్లడించారు. అమరావతిలో పనులు వేగంగా సాగుతున్నాయని, ఏప్రిల్ చివరి నాటికి ఉండవల్లి నుంచి సీడ్ యాక్సిస్ రోడ్డు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు బీజేపీ సభ్యుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంఐఎం సభ్యుడు కౌసర్ మొహిద్దీన్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. బడ్జెట్ సమావేశాలను కనీసం 20 రోజులపాటు నిర్వహించాలని విపక్ష సభ్యులు కోరారు. అయితే, ఈ నెల 30వ తేదీతో సమావేశాలను ముగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. 16వ తేదీన సమావేశాలు మొదలవగా.. 30 వరకు అంటే 14 రోజుల వ్యవధి ఉంటుంది. ఇందులో రెండు ఆదివారాలు, రెండు పండుగ సెలవులు ఉన్నాయి. 17న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ ఉంటుంది. 18న ఈ చర్చకు సీఎం రేవంత్ రెడ్డి సమాధాన మిస్తారు. 19న ఉగాది పర్వదినం. 20న రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. 21న రంజాన్, 22న ఆదివారం సెలవు ఉంటాయి. 23 నుంచి బడ్జెట్ పద్దులపై చర్చ ఉంటుంది. కోర్ అర్బన్ విలీన బిల్లు, మూసీ, గిగ్ వర్కర్ల బిల్లులపైనా చర్చ జరిగే అవకాశం ఉంది. 30న ద్రవ్య వినిమయ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు.

# ఓటమిని ఒప్పుకోలేక దొంగ ఏడుపులు ఏడవలేదా?

విజయనగరం జిల్లా జామిలో పర్యటించిన ఆమె.. జగన్ పై విమర్శలు గుప్పించారు. గత ఎన్నికల సమయంలో ఓటమిని ఒప్పుకోలేక ఈవీఎంలు మారిపోయాయని దొంగ ఏడుపులు ఏడ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. నా అక్కచెల్లెమ్మల ఓట్లు ఎక్కడ పోయాయో అని బీద ఏడుపులు ఏడ్చారని గుర్తుచేశారు.కేంద్ర ఎన్నికల కమిషన్ ఓట్ల తొలగింపుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదన్నారు. అవసరమైన చోట దొంగ ఓట్లు ఉంచి, అవసరం లేనిచోట్ల ఓట్లు తొలగిస్తున్నారని షర్మిల ఆరోపించారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగ విరుద్ధంగా పనిచేస్తోందని విమర్శించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ పథకాలన్నీ పార్టీ వాళ్లకే ఇస్తున్నారని వైఎస్ షర్మిల ఆరోపించారు.ఈ మేరకు విమర్శలు కురిపిస్తున్నారు. అటు వైఎస్ జగన్ ప్రభుత్వ పాలనను ఆమె తప్పుబట్టారు. అప్పుడు కూడా ఇంతే జరిగిందని ఆమె వ్యాఖ్యానించారు. మహానేత ్ా రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉండగా పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పథకాలు ఇచ్చారని షర్మిల గుర్తు చేశారు.అయితే నేటి రాజకీయాలు అలా లేవని, అధికార పక్షంతో ఉంటే తప్పా పథకాలు రావని వైఎస్ షర్మిల మండిపడ్డారు.్జా 5 ఏళ్ల పాలనలో పథకాలు ఆ పార్టీ కార్యకర్తలకే ఇచ్చారని, ఇప్పుడు చంద్రబాబు సైతం తమ కూటమి కార్యకర్తలకే పథకాలు వర్తింప జేస్తున్నారని, ఇదెక్కడి పద్ధతి అని షర్మిల ప్రశ్నించారు. ప్రజలను ప్రజలుగా చూడాలని, పార్టీలకు అంటగట్టడం తగదని సూచించారు. అటు ప్రజలు సైతం పార్టీలకు అతీతంగా ఉండాలని, మార్పు, చైతన్యం రెండూ రావాలని ఆకాంక్షించారు. నేతలు బాగుంటేనే ప్రజలు బాగుంటారని, సిద్ధాంతాలు ప్రజల కోసం రూపొందించాలని,్ా= నిజమైన ప్రజా నాయకుడు అని వైఎస్ షర్మిల కొనియాడారు.గత వైసీపీ ప్రభుత్వంపైనా, ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపైనా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. సంక్షేమ పథకాలను కేవలం తమ పార్టీ కార్యకర్తలకే పరిమితం చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఆమె హితవు పలికారు. ప్రజలను ప్రజలుగా చూడాలి తప్ప, వారికి పార్టీ రంగు పులమడం తగదని అన్నారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్.. కొత్తగా ఈ పథకం పేరును 'వీబీ జి రామ్ జి'గా మార్చిన సంగతి విదితమే) పరిరక్షణ యాత్రలో భాగంగా ఆమె శ్రీకాకుళం జిల్లాలో పర్యటిస్తున్నారు. ఆముదాలవలస నియోజకవర్గం కొర్లకోట గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో పార్టీలు, కులమతాలకు అతీతంగా అందరికీ పథకాలు అందేవని గుర్తుచేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ తెచ్చిన ఉపాధి హామీ పథకం వైఎస్సార్ హయాంలో తమ జీవితాల్లో వెలుగులు నింపిందని, కానీ కేంద్రంలో బీజేపీ వచ్చాక పథకాన్ని నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# పార్లమెంట్ మెట్లపై టీ, పకోడీ.. రాహుల్ గాంధీకి ఆ మాత్రం తెలియదా

రాహుల్ గాంధీ దేశాన్ని అపఖ్యాతి పాలు చేస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. ఇటీవల రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ అనేది చాలా పవిత్ర స్థలమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా రాహుల్‌కు తెలియదా అని ప్రశ్నించారు. రాహుల్ చర్యలను ఏ భారతీయుడూ సమర్థించడని అన్నారు.ప్రస్తుతం అస్సాం పర్యటనలో ఉన్న హోంమంత్రి అమిత్ షా ఆ రాష్ట్ర వైద్యారోగ్య రంగానికి సంబంధించి రూ.2 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ గత పాలనపై విమర్శలు గుప్పించారు. 'గత పదిహేనేళ్ల పాలనలో కాంగ్రెస్ అస్సాం వైద్యారోగ్య బడ్జెట్ నుంచి రూ.150 కోట్లు కాజేసింది. ఆ పార్టీ కేవలం తమ కుటుంబాల పాలన కోసమే పని చేసింది. ఆ సమయంలో రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది' అని అమిత్ షా విమర్శించారు అస్సాం రాష్ట్రంలోని వైద్య సదుపాయాలను గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల స్థాయికి తీసుకురావడానికి సీఎం హిమంత బిశ్వశర్మ ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించేందుకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కాగా, త్వరలో అస్సాం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో హోం మంత్రి అమిత్ షా తరచుగా పర్యటనలు చేస్తున్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లోని కొన్ని కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం రాజ్యసభలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. తెలంగాణలో 27, ఏపీలో 5 కులాలు రాష్ట్రాల ఓబీసీ జాబితాలో ఉన్నాయని.. ఆయా కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని సుదీర్ఘకాలంగా కోరుతున్నారని తెలిపారు. జాతీయ బీసీ కమిషన్ ఇప్పటికే తెలంగాణ, ఏపీ, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్రల్లోని అనేక ఓబీసీ కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని సూచించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రధానంగా తెలంగాణలో 27, ఏపీలోని 5 కులాల వారు సామాజికంగా, ఆర్థికంగా వెనకబడి ఉన్నారని తెలిపారు. ఆయా కులాలను కేంద్ర జాబితాలో చేర్చి, న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ.. ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే, ఇక్కడ ఎంపీ కొకైన్‌తో విందు, చిందులు దారుణమన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తారా..? అని ప్రశ్నించారు. తన పార్టీ ఎంపీకి డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ వచ్చింది కదా.. ఇప్పుడు చంద్రబాబు ఏం చర్యలు తీసుకుంటారని నిలదీశారు.డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన ఎంపీ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని, యువతను డ్రగ్స్ వాడమని ప్రోత్సహిస్తున్నారా..? అని షర్మిల మండిపడ్డారు. ఓట్లు వేసి గెలిపించిన ఏలూరు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తన ఎంపీపై చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని షర్మిల సవాల్ చేశారు.'జగన్మోహన్‌రెడ్డికి ఏంరోగం వచ్చిందో.. మోదీకి బానిసలా మారాడు' అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పారాదిలో ఆదివారం జరిగిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర (రచ్చబండ)లో ఆమె మాట్లాడారు.

## పవన్ కళ్యాణ్ ఆదర్శం గా తీసుకుని తుమ్మలల్లి రమేష్ డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహణ

తుమ్మలపల్లి రమేష్ సొంత ఖర్చులతో గత రెండు సంవత్సరాల నుండి నిర్విరామంగా నిర్వహణ





**జగ్గంపేట మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ జనసేన నాయకులతో కలిసి హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఆదర్శం గా తీసుకుని డొక్కా సీతమ్మ క్యాంటీన్ పేరుతో నిరుపేద ప్రజలకు భోజనాన్ని అందించే కార్యక్రమం గత రెండు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నాను అని,పేదవాడి ఆకలి తీర్చడం లో ఉన్న సంతృప్తి ఏ పని లో లేదు అని తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతుపవన్ కళ్యాణ్ గారిని స్పూర్తి గా తీసుకుని మా నాయకులు తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నందికొట్కూరు పట్టణం (మారుతినగర్)లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రం ప్రారంభం..!!

ముఖ్య అతిథిగా..! నందికొట్కూరు పట్టణ అధ్యక్షులు..!కిరాణం.మన్సూర్ అహ్మద్...!!



**నందికొట్కూరు మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణం(మారుతి నగర్)లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు మారుతి నగర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లెద్దుల.ఏసన్న,బొల్లెద్దుల.రవి కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ చలివేంద్ర కేంద్రాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కిరాణం.మన్సూర్ ముఖ్య అతిథులుగా పాల్గొని అయన చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతినగర్ కాలనీలోఎక్కువ శాతం నిరుపేద కుటుంబాలకు చెందిన వ్యక్తులు ఉన్నారు.కావున ఎండాకాలం వారికి దాహాన్ని తీర్చేందుకు మంచి ఉద్దేశంతో చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అన్నారు.సమాజ సేవ దృష్టిలో పెట్టుకొని సమాజ శ్రేయస్సు కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల కోసం ముందు అడుగులో ఉంటుంది అన్నారు.అంతేకాకుండా నిరుపేద కుటుంబాలకు కూడా సహాయ,సహకారాలు అందించడంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారు అన్నారు.నందికొట్కూరు మున్సిపాలిటీ వారు కూడా రాబోయే రోజుల్లో ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచి నీటిని సరఫరా చేయాలని కోరడం జరిగింది.మారుతి నగర్ లో చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లెద్దుల బ్రదర్స్ ను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్జి,రవికుమార్,మారుతీనగర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు వినతి: యర్రగొండపాలెం బాధితుల ఆవేదన

న్యాయం చెయ్యాలంటూ ఎస్సీ కమిషన్ చైర్మన్ ని కలిసిన – దళిత నాయకులు మెడబలిమి అచ్చుతారావు



**యర్రగొండపాలెం మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** విజయవాడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శ్యామ్యూల్ జవహర్ ని, కమిషన్ సభ్యులు డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజ్, శ్రీపతి (సూళ్లూరుపేట) లను విజయవాడలోని వారి కార్యాలయంలో బాధితులు మర్యాదపూర్వకలగా కలిశారు. ఈ సందర్భంగా దళిత నాయకుడు మెడబలిమి అచ్చుతారావు చైర్మన్‌ను శాలువాతో సత్కరించి, పూలగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం యర్రగొండపాలెం నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాలకు ఎదురవుతున్న భూ సమస్యలపై చైర్మన్‌కు సుదీర్ఘంగా వివరించారు. 2018లో అప్పటి ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజ్ సూచన మేరకు, పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం (చంద్రన్న మోడల్ కాలనీ/ప్రస్తుత జగనన్న కాలనీ) సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో కొండ బోడు భూమిని చదును చేశామని, అయితే ఇంతవరకు దానికి సంబంధించిన బిల్లులు చెల్లించలేదని బాధితులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. యర్రగొండపాలెంలోని సర్వే నంబర్లు 96, 105, 106, 26 లో ఉన్న తమ సొంత భూమిని కొంతమంది అగ్రవర్ణాల వారు అక్రమంగా ఆక్రమించుకున్నారని, తమను కనీసం భూమిలోకి కూడా వెళ్లనీయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు పూర్తి వివరాలతో కూడిన అర్జీని ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు అందజేశారు. సామాన్యులకు జరుగుతున్న ఈ అన్యాయంపై స్పందించి, విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం.






**ఆలమూరు,మార్చి 17(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలంలోని నర్శిపూడి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆలమూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆలమూరు మండలం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎల్ అనిత అధ్యక్షతన ఈ పశు వైద్య శిబిరాన్ని ఆలమూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి దుర్గారావు అధ్వర్యంలో మాజీ ఏఎంసీ చైర్మన్ దునే స్వామి నాయుడు, సొసైటీ అధ్యక్షులు రాయుడు వెంకటస్వామి (బాబ్జి), జనసేన నాయకులు వుండమట్ల బాలాజీ, కొత్తపల్లి నగేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో రెండు పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకునేందుకు కూటమి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని మొదటి గా నర్శిపూడి గ్రామంలో ఏర్పాటు చేసామని, రెండోది రేపు పినపళ్ళ గ్రామంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ పశువైద్య శిబిరంలో డాక్టర్లు జి భాను ప్రకాష్, బి సుభాష్ చంద్ర సమక్షంలో 85 మంది పశు పోషకులు తీసుకువచ్చిన 151 పశువులకు వైద్య సేవలను అందజేసారు. వాటిలో 70 పశువులకు ఆరోగ్య గర్భకోశ పరీక్షలు నిర్వహించగా మిగిలిన 81పశువులకు నట్టల నివారణ నిర్వహించి పశు ఆరోగ్య నిమిత్తం మెరుగైన పోషక విలువలు కలిగిన మినరల్ మిక్చర్ ప్యాకెట్లును, ప్రతి ఒక్క పశువుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి వి పైడేశ్వరావు పశు వైద్య శాఖా,మార్కెట్ కమిటీ సిబ్బంది, పాడి రైతులు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయం అడిగిన మహిళలపై దాడులు డ్రగ్స్ ఎంపీలకు రక్షణ ఇదేనా కూటమి పాలన? జగ్గిరెడ్డి ఆగ్రహం






**ఆలమూరు,మార్చి 17(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కూటమి ప్రభుత్వ విధానాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. తిరుపతి పుణ్యక్షేత్రంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు రాజీనామా చేయాలంటూ శాంతియుతంగా నిరసన చేపట్టిన మహిళా నాయకులపై పోలీసులు దాడులు చేసి, తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి అవమానకరమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అమలాపురం సమీపంలోని ఈదరపల్లి బ్రిడ్జ్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు గుప్పించారు.తిరుమల తిరుపతి వంటి పవిత్రక్షేత్ర గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వివాదాస్పద వ్యవహారాల్లో చిక్కుకోవడం అత్యంత సిగ్గుచేటు అని జగ్గిరెడ్డి విమర్శించారు. మహిళలు శాంతియుతంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినా వారిపై పోలీసులతో దాడులు చేయించడం, తప్పుడు కేసులు నమోదు చేయించడం కూటమి ప్రభుత్వ దుర్మార్గ పాలనకు స్పష్టమైన ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. వెంటనే బీఆర్ నాయుడును పదవి నుంచి తప్పించాలని, లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఇక మరోవైపు హైదరాబాద్ సమీపంలోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో ఇటీవల జరిగిన పోలీసుల దాడిలో ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్ డ్రగ్స్ వాడినట్టు పరీక్షల్లో తేలిన ఘటనను కూడా జగ్గిరెడ్డి తీవ్రంగా ప్రస్తావించారు. డ్రగ్స్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీలను కాపాడుతూ, మరోవైపు మహిళలపై దాడులు చేయడం కూటమి ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. అధికారంలో ఉన్నవారి తప్పులను కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం యత్నిస్తున్నా ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఇటువంటి చర్యలు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకతను మరింత పెంచుతున్నాయని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ, బొమ్మి ఇజ్రాయిల్, తోట త్రిమూర్తులు, మాజీ ఎంపీ చింతా అనురాధ,పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మీ,జాతీయ అవార్డు గ్రహీత,ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు,,కో-ఆర్డినేటర్లు పినిపే శ్రీకాంత్, పిల్లి సూర్యప్రకాశ్, గన్నవరపు శ్రీనివాస్, పాముల రాజేశ్వరిదేవి, తమ్మన్న శ్రీను,నామాల శ్రీను,వనుం సూరిబాబు,తోరాటి రాంబాబు, తోరాతి గోవింద్,వెత్సా శ్రీను,ఎలుగుబంట్ల బూరయ్య,ఎరుకొండ గణేష్,నార్గాని వీరబాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై వారు తీవ్రంగా స్పందిస్తూ కూటమి పాలనపై నిప్పులు చెరిగారు.

# చింతలు తీర్చే అమ్మ.. చింతలూరు శ్రీ నూకాలమ్మ అమ్మవారు



**ఆలమూరు,మార్చి 17(అఖండ భూమి న్యూస్):** నెల రోజుల పాటు జరిగే తీర్ధ మహోత్సవం.చంటిపిల్లల బాలారిష్ట సంరక్షణి.చింతలూరు నూకాంబికా అమ్మణి.తుళ్ళు బిళ్ల – వారపోతల స్వీకారిణి.భక్తజనుల పాలిట అమృత వర్షిణి.చింతల తీర్చే అమ్మ.. చింతలూరు నూకాలమ్మగా ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ప్రసిద్ధి చెందిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకంబికా అమ్మవారి జాతర మహోత్సవం ఈనెల 17 మంగళవారం.అలాగే ఈ రోజు 18న తీర్థ మహోత్సవం, 19న ఉగాది ఉత్సవాలు ఈ ఆలయం వద్ద కన్నులపండువగా జరగనున్నాయి.చంటి పిల్లలకు వచ్చే పొంగు, ఆటలమ్మ వంటి వ్యాధులు దరిచేరకుండా ఈ అమ్మవారు అనుగ్రహిస్తారని భక్తుల విశ్వాసం. అందుకనే ఈ అమ్మవారి దర్శనానికి చంటి పిల్లలతో తల్లిదండ్రులు అధిక సంఖ్యలో ఇక్కడకు తరలి వస్తారు.చంటి పిల్లలతో ఇంత అధిక సంఖ్యలో ఉత్సవాలకు రావడం గోదావరి జిల్లాలలోనే కాదు కోస్తా జిల్లాలలో ఎక్కడా మరో ఆలయం ఉండదనే చెప్పాలి.నెల రోజుల పాటు ఈ అమ్మవారి తీర్ధమహోత్సం జరుగుతుంది. అమ్మవారిని దర్శించుకుని కానుకలు మొక్కుబడులు తీర్చుకోవడమే గాక వారపోత, తుల్లిబిళ్ళ, కావిడి కోళ్లు, గండా దీపం వంటివి ఈ ఆలయంలో భక్తులు ప్రత్యేకంగా చేయడం ఎన్నో దశాబ్దాలుగా వస్తున్న ఆచారం.

### రెండున్నర శతాబ్దాల ఆలయ చరిత్ర

నూకాంబికా అమ్మవారి ఆలయానికి రెండున్నర శతాబ్దాల చరిత్ర ఉంది. అసలు విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ నిర్మానానికే వినూత్న చరిత్ర ఉంది.పూర్వ కాలంలో ఆలయ నిర్మాణాన్ని తన మనోవాంఛ ప్రకారం అంటే అమ్మవారి విగ్రహాన్ని అరటి నారా ఊయలతో ఊపిన తర్వాత తన మూల విగ్రహం ఎక్కడ స్థిరంగా పడుతుందో ఆ స్థలంలో విగ్రహ ప్రతిష్ట తో పాటు ఆలయ నిర్మాణం జరిపించాల్సిందిగా అమ్మవారు ఆజ్ఞాపించినట్లు చరిత్ర చెబుతుంది. ఆ ప్రకారం పితాపురం మహారాజు వారి ఆర్థిక సహాయంతో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు ఆలయ చరిత్రలో పేర్కొన్నారు. అలాగే ఈ అమ్మవారు చింతలూరు వంశపు వారి ఆడపడుచు గాను ఆ చింతలూరు ఇంటిపేరు ఆ గ్రామం పేరుగా రూపాంతరం చెందినట్లు కూడా తెలపబడుచున్నది. అందుకనే ప్రతి ఏటా వార్షిక జాతర మహోత్సవ సందర్భంగా పాల్గొన మాసం శుద్ధ విదియనాడు మధ్యాహ్నం శ్రీ అమ్మవారి బుట్ట గరగ ఎత్తు మహోత్సవం ప్రారంభమై 15 రోజులు పరిసర గ్రామాలలో సంచరించి పౌర్ణమి తిథి నాడు రాత్రి నుండి మోదుగు పూలతో అలంకరించి కొత్త పూల సంబరం, పాత పూల సంబరాలు రోజు విడిచి రోజు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలను తొలుత చింతలూరు పూర్ణచంద్ర ప్రభాకర రావు ఇంటి వద్ద మోదుగు పూల గరగ నివాళులు తీసుకొనుట అలాగే ప్రధాన జాతరనాటి రాత్రి ప్రథమ మొక్కుబడి చింతలూరు సత్యనారాయణ (కరణం) ఇంటిలో కొలవడం ఆచారంగా వస్తుంది.

### జాతర్లకే జాతర చింతలూరు నూకాలమ్మ జాతర

గ్రామదేవతలకు జాతర నిర్వహించడం మనకు తెలిసిందే.కాని చింతలూరు నూకాలమ్మ జాతర అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతుంటారు.తెల్లవార్లూ శరీరం గగుర్పాటు కల్పించే రీతిలో వేలాదిమంది భక్తులు సమక్షంలో, బాణాసంచా కాల్పులు, కళ్లు చెదిరే విద్యుత్ అలంకరణ మధ్య కొనసాగే ఈ జాతరను చూడడానికి రెండు కళ్ళు చాలవంటే అతిశయోక్తి కాదు. అంత రంగ రంగ వైభవంగా జాతర జరుగుతుంది. ఆ మన్నాడు తీర్థ మహోత్సవం కూడా మామూలుగా ఉండదు. పెద్ద ఎత్తున భక్తులు తీర్థ మహోత్సవంలో పాల్గొంటారు. ఇక ఉగాది ఉత్సవాలు ఇక్కడ చాలా ప్రత్యేకతను సంతరించుకుంటాయి. ఎందుకంటే ఆ రోజున అందరూ ఉగాది వేడుకలు తమ ఇంటి వద్ద జరుపుకుంటారు. కాని చింతలూరు పరిసర ప్రాంతాల ప్రజలంతా ఈ ఆలయం వద్దే ఉగాది సందడి చేసుకుంటారు. దూర ప్రాంతాల్లో ఉద్యోగ,వ్యాపార రీత్యా స్థిరపడిన వారంతా సంక్రాంతికి వచ్చినా రాకపోయినా ఈ ఉగాదినాడు కచ్చితంగా వచ్చి బంధుమిత్రులు తో ఎంతో ఆనందంగా గడుపుతారు. అందుకనే ఈ ప్రాంతంలో ఉగాదికి అంత స్పెషల్ ఉంటుంది. ఆలమూరు మండలం తో పాటు మండపేట, కపిలేశ్వరపురం, రావులపాలెం, కడియం మండలాల ప్రజలు ఈ అమ్మవారిని ఆరాధ్య దైవంగా కొలుస్తూ వస్తున్నారు. ఇంటిల్లపాది ఈ అమ్మవారి దర్శనానికి తరలి వస్తారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం రావులపాలెం, రామచంద్రపురం ఆర్టీసీ డిపోల వారు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసారు. ఆర్టీసీ బస్సులు అంతగా లేని రోజుల్లో ప్రైవేటు సిటీ బస్సులను ప్రత్యేకంగా ఏ ప్రాంతాలకు తిప్పేవారు. ఆ సిటీ బస్సులు కూడా లేని రోజుల్లో ఎడ్లబళ్లు, గుర్రం బండ్లు, రిక్షాలు, సైకిళ్లపై చింతలూరు అమ్మవారి ఆలయానికి తరలివచ్చేవారు.అలా వచ్చి ఇలా వెళ్లిపోకుండా ఇక్కడే వంట వార్పులతో రెండు మూడు రోజులు ఉండి వెళ్లేవారు.

### ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ఈ అమ్మవారు ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లన్ని పూర్తి అయ్యాయి. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో పలు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న ఈ అమ్మవారి ఉత్సవాలకు ప్రతిష్టమైన ఏర్పాట్లు చేశారు.ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వీరి అప్పారావు,ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరిల సారధ్యంలో ఉత్సవాలు విజయవంతంగా జరగడానికి చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ఆలయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది నెల రోజులు పాటు వేలంపాటలు నిర్వహించగా ఆలయానికి సుమారు రూ.70 లక్షలు ఆదాయం సమకూరింది. గతంలో కొన్ని రోజులకు మాత్రమే పాటలు నిర్వహించడం వల్ల ఆదాయం స్వల్పంగా ఉండేది. అలాగే ఈసారి దళారుల బెడద లేకుండా ప్రతిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాలకు దళారుల బెడద ఉంటుందని ఎప్పటినుంచో అపనింద ఉంది. కాని అటువంటి దళారులను ఈ ఏడాది కట్టుదిట్ట చేయడంలో పాలకవర్గం, గ్రామ పెద్దలు, అధికార యంత్రాంగం విజయం సాధించిందని చెప్పాలి. ఈ అమ్మవారి మహత్యం ఏమిటంటే ఆలయం సొమ్మును కక్కుర్తి పడితే వారు గుడి చుట్టూనే తిరుగుతారు తప్ప ఎక్కడా ఎదుగూబొదుగు ఉండదు.ఇది అమ్మవారి శాపంగా పేర్కొంటారు.అలాగే ఈ ఏడాది తుళ్ల బిళ్ళ, ఓరకల్ల వంటి వాటివద్ద కూడా దేవస్థానం నిర్ణయిన ధరలు మాత్రమే తీసుకునే విధంగా బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఎవరైనా ఎక్కువ వసూళ్లు చేస్తే తగిన చర్యలు తీసుకునే విధంగా దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టారు.

## ఈశ్వరి ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం.



**జి.మాడుగుల, మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వంతల కొండలరావు అధ్యక్షతన జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాడేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ,తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,అలాగే బిజెపి పార్టీల ఆధ్వర్యంలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని 13వేల నుంచి 20వేలకు పెంచి మూడు విడతల్లో 20000 వేలను రైతులకు ఇచ్చి మాట నిలబెట్టుకుందని అన్నారు.అలాగే ఇప్పుడు జరుగుతున్న ఇరాన్ ,అమెరికా ,ఇజ్రాయిల్ యుద్ధంలో గ్యాస్ సిలిండర్ల కొరతను అధిగమించి ప్రజా శ్రేయస్సు కోసం ఎక్కడ ప్రజలకు ఇబ్బంది పెట్టకుండా గ్యాస్ ను కూడా అందిస్తుందని అలాగే అన్ని రకాల హామీల మేరకు హామీలను నిలబెట్టుకుంటుందని కావున మన ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమేల చిట్టిబాబు ,పి.ఎ. సి. ఎస్ డైరెక్టర్ కిముడు కళ్యాణం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గబ్బాడి శాంతకుమారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్. నాగబ్బాయి, నాయుడు ,పి .భీం బాబు, జి .కొండబాబు, పి. భాస్కరరావు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## పాడి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరి -జాయింట్ డైరెక్టర్ శ్రీధర్

--భద్రవరంలో టీకాలు వేసే కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు





**ఏలేశ్వరం, మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం భద్రవరం గ్రామంలో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు కార్యక్రమం పశుసంవర్ధక శాఖ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పాడి పశువులకు స్థానిక నాయకుల సమక్షంలో వ్యాధి సంరక్షణ దిశగా గాలికుంటు టీకాలు వేశారు.జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ గాలికుంటు టీకాలను రైతులు తప్పనిసరిగా పాడి పశువులకు వేయించాలని పాడి రైతులకు సూచించారు.గాలికుంటు టీకాల యెక్క ప్రాముఖ్యతను వివరించారు.పాడి రైతులకు పశుసంవర్ధక శాఖ సూచనలతో తమ పాడిపశువులను సంరక్షించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అంబేద్కర్, అసిస్టెంట్ డైరెక్టర్ బాలచంద్ర యోగేశ్వర్,భద్రవరం గ్రామ సర్పంచ్ కూనపరెడ్డి సుబ్బారావు,టిడిపి నాయకులు జిగటాపు సూరిబాబు,బిజెపి నాయకులు పోలినాటి బుజ్జి,గ్రామ నాయకులు,పశు వైద్య సిబ్బంది,పాడి రైతులు పాల్గొన్నారు

## ఔషధ మొక్కల సాగులో ఆంధ్రప్రదేశ్ ముందంజ-ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్రం వెల్లడి



**కాకినాడ, మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** రాజ్యసభలో సభ్యుడు సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ సమాధానం ఇస్తూ,ఆంధ్రప్రదేశ్ ఔషధ మరియు సుగంధ మొక్కల సాగులో దేశవ్యాప్తంగా ముందంజలో నిలిచినట్లుతెలిపారు.జాతీయ ఆయుష్ మిషన్ మరియు రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రం గణనీయ పురోగతి సాధించిందని తెలిపారు.2025--26 ఆర్థిక సంవత్సరంలో 15,682 హెక్టార్లలో సాగు జరగగా, 1,51,000 క్వింటాళ్ల ఉత్పత్తి నమోదై, రూ.312.79 కోట్ల విలువ సాధించబడిందని వెల్లడించారు.నన్నారి, సింధూర,అశ్వగంధ,ఘృతకుమారి,పిప్పలి,తులసి వంటి పంటలు ప్రధానంగాసాగవుతున్నాయని మంత్రి తెలిపారు.అలాగే 2015--2020 మధ్య 9,785 మంది రైతులు సబ్సిడీలు మరియు పంట అనంతర మౌలిక సదుపాయాల ద్వారా లబ్ధి పొందారని,12 పోస్ట్-హార్వెస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఔషధ మొక్కల ఎగుమతులు 2020--21లో ?2,796 కోట్ల నుంచి 2024--25లో ?4,508 కోట్లకు పెరిగినట్లు కేంద్రం తెలిపింది.

## చిన్నారి రుద్రాన్ష్ పుట్టినరోజు వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు





**ఆలమూరు,మార్చి 17(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండల పరిధిలోని గ్రామానికి చెందిన కాంద్రేగుల నరసింహమూర్తి, దేవి దంపతుల కుమారుడు వీరమణికంఠ దిలిప్,వరలక్ష్మి దంపతుల ఏకైక కుమారుడు వీర సాయి రుద్రాన్ష్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి.ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు జాతీయ అవార్డు గ్రహీత ప్రముఖ పారిశ్రామికవేత్త రాష్ట్ర కాపు సంఘం ట్రెజరర్, అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు, సామాజిక సేవకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు కార్యక్రమానికి హాజరై చిన్నారి రుద్రాన్ష్‌ను ఆశీర్వదించారు. చిన్నారి జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, చిన్నారి ఆరోగ్యంగా, విద్యలో మంచి ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలమూరు సమీపంలోని శ్రీ వినాయక కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించి సత్కరించారు.ఈ వేడుకలో వనుం సూరిబాబు, ఎలుగుబంట్ల బూరయ్య, ఎరుకొండ గణేష్,నార్గని సెంథిల్ కుమార్,నార్గని వీరబాబు, గ్రామ పెద్దలు, స్నేహితులు, బంధువులు పాల్గొని చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని కోరుకున్నారు.

అఖండ భూమి

బుధవారం 18-03-2026

# మార్చి 18వ తేదీ నుండి ఇంద్రధనస్సు పేరుతో రాష్ట్రంలోని విభిన్న ప్రతిభవంతులకు ఉచిత బస్సు సౌకర్యం... జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర

బుధవారం జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ లో దివ్యాంగ శక్తి ఇంద్రధనస్సు దివ్యాంగులకు ఉచిత బస్సు కార్యక్రమాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** విభిన్న ప్రతిభవంతులకు(దివ్యాంగులకు) ఏపీ ప్రభుత్వం శుభవార్త అందించింది. వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి తెస్తుందని మార్చి 18వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగశక్తి ఇంద్రధనస్సు పేరుతో దివ్యాంగులకు ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది అని 40% వికలాంగత్వం పైబడిన దివ్యాంగులందరికీ పల్లె వెలుగు, ఆర్డినరీ, ఎక్స్ బస్సు, సిటీ ఆర్డినరీ, బస్సులలో ఉచిత బస్సు సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని మార్చి 18వ తేదీ బుధవారం మంగళగిరి నియోజకవర్గంలో ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఉదయం 11 గంటలకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ దివ్యాంగులకు ఉచిత బస్సు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. కావున జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి దివ్యాంగులందరూ రావాలని ఆయన పిలుపునిచ్చారు. దివ్యాంగులను అన్ని విధాల ఆదుకుంటూ 6000, 10,000, 15,000 పింఛన్ పెంచడమే కాకుండా ఈరోజు దివ్యాంగులకు ఉచిత బస్సులు కూడా అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కూటమి సర్కార్ నిర్ణయంపై విభిన్న ప్రతిభావంతుల తరుపున హర్షం వ్యక్తం చేస్తున్నామని కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభవంతు అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తెలియజేశారు.

# రైతన్న సంక్షేమం కోసమే...! అన్నదాత సుఖీభవ పథకం..!! ఎమ్మెల్యే గిత్త.జయసూర్య



**నందికొట్కూరు మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూరు మండలం అన్నదాత సుఖీభవ మరియు పి.ఎం కిసాన్ రైతులు ఖాతాల్లో 3వ విడత నిధులు విడుదల సందర్భంగా మంగళవారం తలముడిపి గ్రామంలో రైతన్న మీకోసం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త.జయసూర్య రైతులను వారి ఇంటికి వెళ్లి కర పత్రాలు పంపిణీ చేస్తూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకోవడం అయినది.ఈ సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు సంవత్సరానికి ?7,500 ఇస్తే కూటమి ప్రభుత్వం రైతులకు సంవత్సరానికి రాష్ట్ర వాటా 14,000 ఇస్తుంది.పి.ఎం కిసాన్ కింద 6000 కలిపి రైతులకు ఖాతాలో జమ చేయడం జరిగింది అని తెలిపారు.ధాన్యం కొనుగోలుకు 10,571కోట్లు చెల్లింపు,41.38 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు సరఫరా,240 కోట్లు రాయితీ విత్తనాలు,6 లక్షలు భూసార పరీక్షలు,1100 కోట్లు పంట నష్ట సాయం,వ్యవసాయ యాంత్రీకరణకు 219 కోట్లు చెల్లింపు ఇలా రైతుల సంక్షేమానికి పాటుపడుతుంటే రైతులు ఆనందంతో ఇది మంచి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వానికి మద్దతుగా నిలబడదాం అంటున్నారు.ఈ కార్యక్రమంలోమండల నాయకులు వంగాల.శివరామరెడ్డి,మండల కన్వీనర్ ఖాతా.రమేష్ రెడ్డి,రమణారెడ్డి,బాల నాగిరెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్,ఇబ్రహీం,పురుషోత్తం రెడ్డి,మల్లికార్జున,మండల బి.సి సెల్ అధ్యక్షులు,గోపాల్,వెంకటస్వామి రెడ్డి,సుధాకర్ రెడ్డి,రోల్లపాడు,రామస్వామి రెడ్డి,ఎమ్మార్వో శ్రీనివాసులు,అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఏ.డి గిరీష్,పీర్ నాయక్,మండల గ్రామ నాయకులు రైతులు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

# శ్రీశైలం ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పై ప్రత్యేక దృష్టి





**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ మార్చి, 17:** రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసిన వాహనాలను టోయింగ్ వెహికల్స్ ద్వారా పార్కింగ్ ప్రదేశాలకు తరలింపు. భక్తులు తమ వాహనాలను పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే నిలుపుకోవాలని పోలీసు అధికారుల విజ్ఞప్తి.నంద్యాల జిల్లాలోని శ్రీశైల క్షేత్రం నందు ఉగాది మహోత్సవాలు జరుగుతున్న సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శనం నిమిత్తం విచ్చేయుచున్న భక్తులతో శ్రీశైల క్షేత్రం రద్దీగా మారింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని భద్రతాపరంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందినంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ గారి ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో శ్రీశైల క్షేత్రం నందు పోలీస్ అధికారులు భక్తులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాల క్రమబద్ధీకరణకు మొబైల్ వాహనాలను ఉపయోగించడం మరియు ఇదివరకే రోడ్లపై వాహనాలు నిలపరాదని మీడియా ద్వారా మరియు దేవస్థానం వారి మైక్ అనౌన్స్మెంట్ ద్వారా తెలియజేయడం జరిగింది. కానీ కొంతమంది వాహనదారులు ఇతర వాహనాలకు ఇబ్బందికరంగా ట్రాఫిక్ అంతరాయం కలిగేలా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు పార్క్ చేసుకోవడం జరిగింది.సదరు వాహనాలను పోలీస్ అధికారులు టోయింగ్ వెహికల్స్ ద్వారా పార్కింగ్ ప్రదేశాలకు తరలించడం జరుగుతుందని తెలియజేశారు. కావున భక్తులు తమ వాహనాలను రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసుకోకుండా రింగ్ రోడ్డు వైపు గల విశాలమైన పార్కింగ్ ప్రదేశాలలో మరియు ఆర్టీసీ బస్టాండ్ వైపు గల పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే నిలుపుకోవాలని పోలీసు అధికారులు తెలియజేయడం జరుగుతుంది.

# చందోలు నిజాం సోదరులు ఆధ్వర్యంలో రంజాన్ తోఫా ఇఫ్తార్ విందు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ మార్చి 17 (అఖండ భూమి న్యూస్) :** నిరుపేదల సేవలో చందోలు నిజాం సోదరులు ఆదర్శంగా నిలుస్తున్నారు ఎన్నో సందర్భాల్లో పేదల కోసం అవసరమైన చేతనివ్వటంలో ఈ సోదరులు నిరంతరం పరితపిస్తున్నారు బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడిగా ఉన్న సయ్యద్ నిజాం పార్టీలో ఒక బలమైన నాయకుడిగా ఎదుగుతూ వస్తున్నారు పార్టీ నాయకత్వాన్ని బలపరచడంతో పాటు నిరుపేదలకు సేవ చేయడంలో తమ వంతు సేవలు అందిస్తున్నారు.ఆపద సమయంలో నిరుపేదలను ఆదుకోవడంలో ఈ సోదరులు చందోలు గ్రామంలో ఆదర్శప్రాయంగా నిలిచారు.పార్టీకి బలమైన నాయకత్వాన్ని అందించడంలో సయ్యద్ నిజాం పార్టీకి విశిష్టమైన సేవలు అందిస్తున్నారు. బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ సూచన మేరకు అనేక కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రతిఏటా రంజాన్ మాసంలో నిరుపేదలకు పెద్ద ఎత్తున రంజాన్ తోఫా అందించడంలో సయ్యద్ నిజాం కుటుంబం ఈ ప్రాంతంలోనే మంచి పేరు ఉంది. ప్రతి ఒక్కరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని బలమైన ఆకాంక్షను వ్యక్తం చేస్తూ రంజన్ విశిష్టతను చాటి చెప్పుతో ఈ కార్యక్రమాన్ని ఎంత ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు నిజాం సోదరుడు ఆదివారం సయ్యద్ నిజాం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వేలాది మంది పాల్గొన్నారు ఇదే సందర్భంలో నిరుపేదలకు రంజాన్ తోఫా అందించారు బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి పాల్గొని నిరుపేదలకు రంజాన్ తోఫా ను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫరూక్ షిబ్లీ,మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అఫ్జల్, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి డాక్టర్ సౌపాటి గ్లోరీ యానెట్, సాంబరాజు వెంకటపతి రాజు, నియాజి, కాసిం, మీరా ముస్లిం సోదర సోదరీమణులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కొత్తూరులో తాటాకు ఇల్లు దగ్ధం

లక్ష రూపాయలు ఆస్తి నష్టం



**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం ఆర్ కొత్తూరు లో తాటాకు ఇల్లు దగ్ధమై లక్ష రూపాయలు నష్టం వాటిల్లింది. ఆర్ కొత్తూరు గ్రామానికి చెందిన బూరుకు నూకరాజు బూరుకు రమణమ్మ కు చెందిన తాటాకు ఇల్లుకు ఆకస్మికంగా మంటలు వ్యాపించడంతో ఇంట్లో ఉన్న సామాగ్రి అంత అగ్నికి ఆహుతి అయింది. పట్టుకున్న బట్టలు తప్ప ఏమీ మిగలకుండా దగ్ధమవడంతో నిరుపేదలు బోరున విలపిస్తున్నారు. ప్రభుత్వము స్పందించి తమను ఆదుకోవాలని అగ్ని బాధితులు కోరుతున్నారు

# గృహ లబ్ధిదారులకు ప్రభుత్వం ఐదు లక్షలు చెల్లించాలి

ఈనెల 24న రంపచోడవరంలో సిపిఐ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి "పొట్టిక సత్యనారాయణ "





**కొయ్యూరు అల్లూరి జిల్లామార్చి 17 (అఖండ భూమి న్యూస్):** నిరుపేదలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే గృహాలకు ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలో రామనాపల్లి గ్రామంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో నిరుపేదలకు రెండు సెంట్లు భూమి, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ప్రభుత్వము కల్పించాలని అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ప్రకటించిన విధంగా జీవో నెంబర్ 23 సడలించాలని, భూ మాఫియాను అరికట్టాలని, అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలన్నారు ముఖ్యంగా పట్టణాల్లోనూ గ్రామీణ ప్రాంతాల్లోనూ దళితవాడల్లో స్మశానవాటికలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**ఈ నెల 24న రంపచోడవరంలో సిపిఐ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు**

ఈ నెల 24న రంపచోడవరం కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని పొట్టిక సత్యనారాయణ తెలిపారు. అలాగే ఈ నెల 25న చింతూరులో భారత కమ్యూనిస్టు పార్టీ నిధి సేకరణ కొరకు మాస్ కలెక్షన్ నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సభ్యులు జెవి సత్యనారాయణమూర్తి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు సత్యనారాయణ తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ధన్యంరాజు కనకరాజు కార్యదర్శి వియ్యపు నానాజీ, మాజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు సిపిఐ పార్టీ నాయకులు మాదల వీర వెంకట సత్యనారాయణ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# జోగంపేట కోనేరు అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపీడీవో శ్రీనివాసరావు

-మూడు లక్షల రూపాయలతో గట్టు వెడల్పు, వాకింగ్ ట్రాక్, మొక్కల పెంపకం

-వైస్ ఎంపీపీ జక్కు నాగమణి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు



**గొలుగొండ మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం జోగంపేట గ్రామంలో కోనేరు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. వైస్ ఎంపీపీ జక్కు నాగమణి ఆధ్వర్యంలో మండల పరిషత్ నిధులతో ఈ పనులు చేపట్టారు. మంగళవారం ఎంపీడీవో శ్రీనివాసరావు గ్రామాన్ని సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు లక్షల రూపాయల మండల పరిషత్ నిధులతో కోనేరు గట్టు వెడల్పు చేయడం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.

# శ్రీశైల క్షేత్రం నందు ఉగాది మహోత్సవాలలో ప్రశాంతంగా స్వామి, అమ్మవార్ల దర్శనాలు నంద్యాల ఎస్పీ సునీల్ షోరాణ్

దేవస్థాన కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతరం పర్యవేక్షణ.





**శ్రీశైలం మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంతంగా స్వామి ,అమ్మవార్లను దర్శించుకునేలా సుమారు 1800 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు.లి భక్తుల భద్రత మరియు ఆలయ భద్రతను దృష్టిలో ఉంచుకొని గుడి లోపలికి ప్రవేశించు మార్గాలలో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ (ఐఖీవీణ) హ్యాండ్ హోల్డ్ మెటల్ డిటెక్టర్ (ఎఎవీణ) ల సహాయంతో ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి లోపలికి అనుమతిస్తున్న పోలీసులు. శ్రీశైల క్షేత్ర పరిసరాలను రోడ్డు ఓపెనింగ్ పార్టీల ద్వారా (=ూా) పోలీస్ జాగిలాల ద్వారా అనుమానం ఉన్న ప్రతి ప్రదేశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుంది.అటవీమార్గం ద్వారా కైలాష్ మార్గంలోపాదయాత్రగా వేలాదిగా భక్తులు తరలి వస్తున్న భక్తులు, ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు. వాహనాలకు మరియు భక్తుల రాకపోకలకు అంతరాయం లేకుండా రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసిన వాహనాలని టోయింగ్ వెహికల్ ద్వారా పార్కింగ్ ప్రదేశాలకు తరలింపు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా తాగునీరు, భోజన వసతులు, పార్కింగ్ ప్రదేశాలు, తాత్కాలిక విశ్రాంతి కేంద్రాలు, వైద్య శిబిరాలు తదితర సౌకర్యాల ఏర్పాటు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అందరికీ స్వామి, అమ్మవార్ల దర్శనం జరిగేలా పటిష్ట ఏర్పాట్లు.. జజ కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాల ద్వారా భక్తుల భద్రత మరియు వాహనాల రద్దీ పర్యవేక్షణ. ప్రతిరోజు సుమారు లక్షకు పైగా స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు పోలీస్ వారి మార్గదర్శకాలను సూచనలనుఅనుసరిస్తూ ప్రశాంత వాతావరణంలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని సురక్షితంగా మీగమ్యస్థానాలు చేరాలని భక్తులకు పోలీస్ వారి విజ్ఞప్తి చేశారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సర్పంచ్లు, ఎంపిటిసిలకు సన్మాన కార్యక్రమం

ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర





**నాతవరం మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నాతవరంలో మంగళవారం మండలంలోని మహిళా సర్పంచ్ లు, ఎంపిటిసిలకు సన్మాన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర, తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర సర్పంచ్లు, ఎంపీటీసీలను సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో సూర్యచంద్ర మాట్లాడుతూ మహిళలకు సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల పేరిట ఇప్పటికే తల్లికి వందనం, స్త్రీశక్తి ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అందిస్తుందని చెప్పారు. మహిళా సాధికారిత, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, ఎంపీపీ సాగిన లక్షణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, పిఏసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం, సింగంపల్లి సన్యాసిదేముడు, అంకంరెడ్డి నానిబాబు, మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు, నేతలు విజయ్ కుమార్, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ఆహ్వానం





**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** గోకవరం గ్రామంలో జరగబోవు గ్రామ దేవత మాతృశ్రీ గుబ్బాలమ్మ జాతర మహోత్సవాలకు హాజరుకావాలని, చల్లని దేవత గుబ్బాలమ్మ ఆశీస్సులు పొందాలని ఆలయ చైర్మన్ ఆచంట ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే టిడిపి వార్డ్ మెంబర్ జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు మంగళవారం నాడు జగ్గంపేటలో పార్టీ కార్యాలయం నందు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ జడ్పీ చైర్మన్, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కు ఆహ్వానాలు అందించారు. నిత్యం దైవ చింతనతో నడయాడే నియోజవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ సారధ్యంలో కమిటీ సభ్యులందరూ కలిసి ఆలయ ప్రతిష్టను మరింత ముందుకు తీసుకు వెళు న్నామని జ్యోతుల నవీన్ కు చైర్మన్ రాజు తెలిపారు. ఈనెల 18 నుండి 23 వరకు జాతర మహోత్సవ ఘనంగా జరగనున్నమని, 26వ తారీఖున గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.గ్రామ ప్రజల సహకారంతో, సమన్వయంతో ఎంతో సంతోషంగా జరుపుకునే గ్రామ దేవత జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరారు. ఉగాది పర్వదినాన అమ్మవారి జాతర మహోత్సవాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని ఈ కార్యక్రమంలో అతిరథ మహారదులతో పాటు , నాయకులు ,అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆచంటరాజు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యకులు కందుల చిట్టిబాబు ఆలయ వైస్ చైర్మన్ గన్నెడ్డి సన్యాసిరావు, వైస్ చైర్మన్ ముప్పిడి నాగేశ్వరరావు, వెన్ను వీరబాబు, టిడిపి మండల మీడియా కోఆర్డినేటర్ కొంగరపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన..! ఎమ్మెల్యే,గిత్త.జయసూర్య..!!



**నందికొట్కూరు మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూరు మండలం(గ్రామం)లో జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు నాణ్యమైన,పౌష్టికాహారాన్ని అందించే,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం'పథకాన్ని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ఆకస్మిక తనిఖీ చేశారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి,విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పాఠశాల పరిసరాలు పరిశీలిస్తూ పాఠశాల మౌలిక సదుపాయాలు విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందుబాటులో ఉందా డ్రింకింగ్ వాటర్ సదుపాయం,తగినన్ని పరిశుభ్రమైన మరుగుదొడ్లు ఉన్నాయా లేదా,విద్యార్థులందరికీ సరిపడా బెంచీలు,కూర్చునే సదుపాయం ఉందా,గ్రంధాలయం సక్రమంగా,క్రమపద్ధతిలో పనిచేస్తుందా,క్రీడా సామగ్రి ఉన్నాయా,విద్యార్థులందరికీ స్టూడెంట్ కిట్స్ అందాయా,అర్హులైన విద్యార్థులకు తల్లికి వందనం'పథకం లబ్ధి అందుతోందా మధ్యాహ్న భోజనం నాణ్యత సంతృప్తికరంగా విద్యార్థులకు అందిస్తున్నర కోడిగుడ్డు మరియు చిక్కి ల నాణ్యత బాగుందా అని పాఠశాల ఉపాధ్యాయుల పనితీరుపై పిల్లలను అభిప్రాయాన్ని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించకపోతే వారి పైన కఠిన చర్యలు తీసుకోబడుతుంది అని అయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఖాతా.రమేష్ రెడ్డి కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు,పాల్గొనడం జరిగింది.

# మత్స్యకారులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ఎంతో ఉపయోగపడుతుంది... జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

పి ఎం ఎం ఎస్ వై పథకం ద్వారా ఇద్దరు లబ్ధిదారులకు మూడు చక్రాల ఆటోల పంపిణీ





**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** మత్స్యకారులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ఎంతో ఉపయోగపడుతుంది అనిజిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట మండలం మత్స్యశాఖ సహాయ తనిఖీ అధికారి కార్యాలయ పరిధిలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (పి ఎం ఎం ఎస్ వై) లో లబ్ధిదారులైన జగ్గంపేట గ్రామానికి చెందిన మత్స్యకారుడు కొత్తపల్లి మోహన్ రావు కి (ఎస్సీ)60 శాతం సబ్సిడీతోను జగ్గంపేట మండలం జే కొత్తూరు గ్రామానికి చెందిన రాయుడు సాయిరాం (బిసి) 40% సబ్సిడీతోనే మంజూరైన మూడు చక్రాల ఆటోలు, ఐస్ బాక్సులు లబ్ధిదారులకు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవీన్ మాట్లాడుతూప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పి ఎం ఎం ఎస్ వై) కింద మత్స్యకారులకు ఐస్ బాక్స్లతో కూడిన ఆటోలు (మూడు చక్రాల) సబ్సిడీపై పంపిణీ చేయబడుతున్నాయి. ఈ పథకంలో భాగంగా, ఆటోలపై, ఎనుకబడిన వర్గాలకు 60 శాతం జనరల్ కేటగిరీకి కు 40 శాతం ఆర్థిక సహాయం అందుతుంది. అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, బురి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, రాయి సాయి తుమ్మల కిషోర్, చింతల కన్నారావు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఎం లావణ్య , మత్స్యశాఖ తనిఖీ అధికారి కర్రీ రామకృష్ణ, మత్స్య శాఖ సహాయకురాలు కె పద్మ, పీలా మహేష్, బద్ది సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి:ఏ డి ఏ మోహన రావు





**గుంటూరు ( ఏబీ నెట్వర్క్ )మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలంలోని వేములూరిపాడు, రేపూడి, నుదురుపాడు గ్రామాల పరిధిలో రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. మోహన్ రావు, మండల వ్యవసాయ అధికారి జే. వాసంతి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమము మార్చి 16 నుండి 18 వరకు మరియు మార్చి 23 నుండి 25 వరకు ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిధులు పట్టే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. అలాగే నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు అనే ఐదు అంశాలను ఆధారంగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. అలాగే 2027 వ సంవత్సరం వర్ష భావపు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందనీ, కావున కొద్ది నీటితో పండించే పంటలైన అపరాలు మరియు చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలన్నారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న గల్ఫ్ యుద్ధం కారణంగా రైతులు తమ ఉత్పత్తులను ఇతర దేశాలకు పంపించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ఎరువుల యాజమాన్య పద్ధతులు, మద్దతు ధరల గురించి పూర్తి సమాచారాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ సుభాని, గ్రామ వ్యవసాయ సహాయకులు రాంబాబు, నాగేశ్వరావు, కిరణ్, సాంబశివరావులు పాల్గొన్నారు.

## జోగంపేటలో అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

-ఏప్రిల్ 3న ప్రారంభం -- విజేతలకు రూ.30 వేల మొదటి బహుమతి

-రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారులకు ఆహ్వానం



**గొలుగొండ మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం జోగంపేట గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలు ఏప్రిల్ 3వ తేదీ శుక్రవారం ఉ. 11 గంటల నుంచి ప్రారంభమవుతాయి. పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల క్రీడాకారులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.30వేలు, రెండవ బహుమతిగా రూ.15వేలు నగదు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఎంట్రీ ఫీజు రూ.600గా నిర్ణయించగా, రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ మార్చి 30గా తెలిపారు. ఎంపైర్ల తుది నిర్ణయమే అమలు చేయబడుతుందని స్పష్టం చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదానం నిర్వహించబడుతుందని, ఈ పోటీలలో ఆసక్తి గల క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. వివరాలకు సిహెచ్. శివప్రసాద్ (9542569079, 9392042482)లను సంప్రదించాలని తెలిపారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఎమ్మెల్యే యరపతినేని

రైతులకు ప్రకృతి వ్యవసాయ విత్తనాలు పంపిణీ చేసిన కలెక్టర్



**మాచవరం మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతుల జీవితాల్లో కొత్త దిశను దేశం చేసేందుకు పంచ సూత్రాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం రామాపురం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు రైతులకు నాణ్యమైన విత్తనాల ద్వారా మంచి దిగుబడులు సాధిస్తారని తద్వారా లాభాలు గడిస్తారని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు అనంతరం రైతులకు రైతు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ విత్తనాలను రైతులకు మహిళలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీకృష్ణ వ్యవసాయ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## గ్రామాల్లో పోలీసుల అవగాహన కార్యక్రమాలు

యువతకు వాలీబాల్ కిట్ల పంపిణీ.



**జి.మాడుగుల, మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కిల్లంకోట పంచాయతీ పరిధిలోని చింతగొప్ప, రాసరాయి, చిలకపనస గ్రామాలను ఎస్సై సాయిరాం పడాల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, ఏపీఎస్పీ బృందం సందర్శించింది. గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గంజాయి దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలు, మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా యువతకు 4 వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రజల సహకారం అవసరమని ఎస్సై సాయిరాం పడాల్ సూచించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జి.మాడుగులలో ఆకస్మిక తనిఖీలు జాగ్రత్తలపై అవగాహన



**జి.మాడుగుల, మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** మండల ఆరోగ్య కేంద్రంలో అడిషనల్ డీఎంహెచ్‌వో టి. ప్రతాప్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం వాసింగి, కొక్కిరపల్లి పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఆర్‌బీఎస్‌కే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న వివరాలను త్వరగా పూర్తి చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎండాకాలం దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మరిగించిన నీరు తప్పనిసరిగా తాగాలని సూచించారు. నివాస ప్రాంతాల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే ఆర్ బి ఎస్ కె రిపోర్టులు పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కిషోర్, హెల్త్ అసిస్టెంట్ ఆర్. శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**గొలుగొండ మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం లింగంపేట పంచాయతీలో మంగళవారం జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబు తెలిపారు. అయన మాట్లాడుతూ ఉద్యమి సభ్యత్వ నమోదు ఈరోజుతో ముగియనున్నందున జనసేన పార్టీ సిద్ధాంతాలు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సేవా గుణాలు నచ్చిన వారు ఆలస్యం చేయకుండా వెంటనే సభ్యత్వం పొందాలని కోరారు. యువత ఎక్కువగా ముందుకు వచ్చి పార్టీలో చేరడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరిసా స్వామి నాయుడు, మద్దపు కామనాయుడు, ఎలిసెట్టి సాయికుమార్, పాతాళ కుశరాజు, మాడెం నాగేశ్వరావు, కర్రీ శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వారపు సంతల్లో నాణ్యతలేని సరుకులను విక్రయిస్తే చర్యలు తప్పవు

మంప ఎస్ ఐ శ్రీనివాస్.




**కొయ్యూరు, అల్లూరి జిల్లా మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో వారం వారం నిర్వహించే వారపు సంతల్లో నాణ్యమైన నిత్యావసరాల సరికులతో పాటు, కాస్మోటిక్స్ ఇతర వస్తువులను విక్రయించాలని అలా చెయ్యని వ్యాపారులపై చర్యలు తీసుకోవటం తప్పదని మంప ఎస్ ఐ ఎస్ .శ్రీనివాస్ అన్నారు. కొయ్యూరు మండలం మారుమూల నున్న గరిమండ లో మంగళవారం జరిగే వారపు సంత లో ఎస్ ఐ పలువురు వ్యాపారులు విక్రయిస్తున్న సరుకులను తనిఖీ చేశారు. గిరిజనులు కొనుగోలు చేసి వాటి మీద రెట్లు, నాణ్యత ప్రమాణాలను ఎస్ ఐ పరిశీలించారు. అనంతరం ఎస్ ఐ సంత లో వ్యాపారులతో మాట్లాడుతూ ఏ వస్తువు విక్రయించిన వాటిని మన్నిక గలవి అమ్మేటట్టు చూడాలని సూచించారు. అమాయిక గిరిజనులకు నాణ్యత లేని వస్తువులను విక్రయించి మోసం చేసే విధానాన్ని మానుకోవాలని అన్నారు. అలా చేయని వ్యాపారులపై చట్ట వ్యతిరేకమైన వాటికి పాల్పడిన నేరానికి తగిన కేసులు నమోదు చేయటం తప్పదని ఎస్ ఐ హెచ్చరించారు. అనంతరం వారపు సంత కు వచ్చిన యువకులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎక్కువగా సైబర్ నేరాల సంఖ్య బాగా పెరిగిందనీ యువత వాటి జోలికి పోరాధని సూచించారు. గ్యాస్ బుకింగ్, స్కాలర్షిప్ ల పేర్లు తో ఫోన్ ద్వారా నిమిషాల్లోనే మేసేజ్ రావటం వాటిని పరిశీలించకుండా వాడితే తీవ్ర నష్టం కలుగుతున్న నేపథ్యంలో యువత జాగ్రత్త వహించాలని తెలిపారు.తూనికలు, కొలతలు తేడా లేకుండా నమ్మకమైన వ్యాపారం సాగించాలని వ్యాపారులకు హెచ్చరించారు.ఈ ఎస్ ఐ సందర్శన లో పలువురు ఏపీఎస్ పి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 19న శ్రీరామనవమి తలంబ్రాల పాట. ధర్మకర్త కాశీ విశ్వనాథం



**మాచవరం మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని ఈనెల 19వ తేదీ ఉగాది పండుగ రోజున మాచవరంలోని ఆర్యవైశ్య శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానంలో శ్రీరామనవమి తలంబ్రాల పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త వంకాయల కాశీ విశ్వనాథం వంకాయల రమేష్ మంగళవారం తెలిపారు. ఈనెల 27వ తేదీన నిర్వహించనున్న శ్రీరామనవమి సందర్భంగా పీటల మీద కూర్చొని స్వామివారికి తలంబ్రాలు పోసే ఆర్యవైశ్య దంపతులు ఈ తలంబ్రాలు పాటలో పాల్గొనవచ్చునన్నారు ఉగాది రోజున రాత్రి 8 గంటలకు సీతారామ స్వామివారి దేవస్థానంలో ఈ పాట నిర్వహిస్తున్నామన్నారు ఆర్యవైశ్యులందరూ ఈ తలంబ్రాల పాటలు పాల్గొనాలని కోరారు

## ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలపై భారీ ఊరట..

50% వడ్డీ మాఫీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..

పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు: ఆర్వో పి.సుబ్బారావు.



**చిలకలూరిపేట మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించే కీలక నిర్ణయం తీసుకుంది అని చిలకలూరిపేట మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ పి. సుబ్బారావు తెలిపారు. చిలకలూరిపేట మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నాడు మీడియాతో ఆయన మాట్లాడుతూ జీఓ ఎంఎస్ నం. 58, తేదీ 16-03-2026 ప్రకారం ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలపై ప్రత్యేక “వన్ టైం స్కీమ్”ను ప్రకటించింది అని,ఈ పథకం ద్వారా పన్ను చెల్లింపుదారులకు 50 శాతం వరకు వడ్డీ మాఫీ ఇవ్వనున్నారు. ముఖ్యంగా అసలు పన్ను (ప్రిన్సిపల్ ట్యాక్స్) మొత్తాన్ని 100 శాతం చెల్లించిన పక్షంలో, పేరుకుపోయిన వడ్డీపై సగం వరకు రాయితీ లభించనుంది.దీని వల్ల బకాయిల భారం తగ్గి,పన్ను చెల్లింపుదారులు సులభంగా బకాయిలను క్లియర్ చేసుకునే అవకాశం కలుగుతుంది. ప్రభుత్వం కల్పించిన ఈ వెసులుబాటు 31-03-2026 వరకు మాత్రమే అమల్లో ఉంటుంది. కాబట్టి సంబంధితులు ఈ గడువు లోపు అవకాశాన్ని చిలకలూరిపేట పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచనలు చేశారు

## దేవరంపాడు కొండపై శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రత పూజలు..



**మాచవరం మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** దేవరంపాడు మత్యావతార శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మంగళవారం శ్రీ సత్యనారాయణ స్వామి వారి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బాలాజీ సేమ్ అధినేత భవనాసి ఆంజనేయులు పిడుగురాళ్ల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం మాజీ అధ్యక్షులు కొత్త రఘురామయ్య . పిడుగురాళ్ల శిరిడి సాయి మందిరం అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా గుంటూరు బాలాజీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ భవనాసి కాశీ విశ్వనాథం దంపత సమేతంగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.... ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని అందజేశారు.

## వేణుతలకాటమరాజు గంగ భవాని తిరునాళ్లకు బోడె రామచంద్ర యాదవ్ రాక



**పెద్దారవీడు మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని శ్రీ వేణుతలకాటమరాజు గంగాభవాని తిరునాళ్లు బుధవారం (18-03-2026) అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ వేడుకలకు బీసీవై పార్టీ అధినేత శ్రీ బోడె రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. తిరునాళ్ల సందర్భంగా భక్తులను అలరించేందుకు బీసీవై పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎలక్ట్రిక్ ప్రభ, ప్రముఖ కళాకారులతో ఆర్కెస్ట్రాను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర యాదవ్‌తో పాటు బీసీవై పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులిమి ఆత్మారాములు, అడ్వకేట్ యరగొర్ల విజయవర్ధన్ యాదవ్, ఫోరం ఫర్ ఆర్టీఐ మార్కాపురం జిల్లా అధ్యక్షుడు మూడమంచు పెద్ద బ్రహ్మయ్య, పార్టీ యూత్ కన్వీనర్ కాటం రాజు తదితరులు పాల్గొననున్నారు. ఈ మేరకు తిరునాళ్ల ఏర్పాట్లను పార్టీ శ్రేణులు భక్తులు, శ్రీ బోడే రామచంద్ర యాదవ్అభిమానులు ,ఇప్పటికే పూర్తి చేశారు . భారీ ఎత్తున తరలివచ్చి తిరునాళ్లను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## కంది పంటలో సమగ్ర సస్యరక్షణ పై రైతులకు అవగాహన



**మాచవరం మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** కంది పంటలో సమగ్ర సస్యరక్షణ పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మాచవరం రైతు సేవా కేంద్రంలో కంది పంటపై రైతులకు క్షేత్ర ప్రదర్శన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త సాంబశివరావు మాట్లాడుతూ కంది పంటలో పురుగులు వాటి నివారణ గురించి అలాగే విత్తన శుద్ధి నీటి యాజమాన్య పద్ధతి సత్యరక్షణ చర్యల గురించి రైతులకు సూచనలు సలహాలు అందజేశారు. సకాలంలో మందులు పిచికారీ చేసి కంది పంటను కాపాడుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె రామమ్మ గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రియాంక గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు

## ద్వారకానగరంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

-సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి చేతుల మీదుగా పనుల ప్రారంభం

-స్పీకర్ అయ్యన్న చొరవతోనే పంచాయతీ అభివృద్ధి- యువనాయకులు ఆనంద్



**గొలుగొండ మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం పాతమల్లంపేట పంచాయతీ పరిధిలోని ద్వారకానగరం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సహకారంతో శుభారంభం జరిగింది. మంగళవారం సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గెడ్డం నానాజీ, జోగుపేట మాజీ సర్పంచ్ సూర్ల బాబ్జి, రాయపురెడ్డి జెమిలు, రాయపురెడ్డి రాము, సింగంపల్లి దేవుడు, నీలపు చంద్రరావు, సూరల్ల నూకరాజు, వీఆర్పీ ఆర్. విజయతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదేపా యువ నాయకుడు గెడ్డం ఆనంద్ మాట్లాడుతూ పాతమల్లంపేట పంచాయతీ పరిధిలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి రహదారులు ఏర్పాటు చేయిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు సేవలను గ్రామ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు.

## మాచవరంలో మహిళలకు వృద్ధులకు చీరలు పంపిణీ



**మాచవరం మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** రంజాన్ వేడుకలు పురస్కరించుకొని మాచవరం ఎంపీడీవో కార్యాలయం అటెండర్ షేక్ సుభాని ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధులకు మహిళలకు చీరల పంపిణీ చేశారు. రంజాన్ మాసంలో పేద ప్రజలకు అన్నదానాలతో పాటు వస్త్రధానాలు చేయటం ఎంతో విశేషమని అందుకే తాను కొన్ని సంవత్సరాలుగా ప్రతి రంజాన్ పండుగకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని సుభాని అన్నారు. అలాగే పలువురు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందజేశారు

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

కొయ్యూరు సీఐ పి.శ్రీనివాసరావు ఎస్సై కిషోర్ వర్మ




**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** ప్రతి ఒక్కరు సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని కొయ్యూరు సీఐ బి శ్రీనివాసరావు ఎస్సై కిషోర్ వర్మ అన్నారు. మంగళవారం కాకరపాడు జంక్షన్ లో యువతకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అలాగే డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలు వాటి నియంత్రణ గురించి కూడా వివరించారు. యువతను పట్టిపీడిస్తున్న మహమ్మారి గంజాయి వంటి జోలికి వెళ్లి యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితబోధ చేశారు. అలాగే నాటు సారా ద్వారా కలిగే అనర్థాలు గురించి వివరించారు. అంతేకాకుండా వివిధ ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలు జరిగినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అలాంటి వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది యువత పాల్గొన్నారు.

## ఏపీ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసి కిర్లంపూడి మండల కమిటీ ఎన్నిక.

-జేఏసీ చైర్మన్ గా కిర్లంపూడి తహసీల్దార్ కె సాయికిరణ్.



**కిర్లంపూడి, మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** ఏపీ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ కిర్లంపూడి మండలం కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జేఏసీ చైర్మన్ గా మండల తహశీల్దార్ కూన సాయికిరణ్,కో చైర్మన్ గా మండల రెవెన్యూ అధికారిణి కె వి సత్యదేవి, మండల కన్వీనర్ గా ఎం.గుర్రయ్య సెక్రటరీ జనరల్ గా సర్వేయర్, జి అనిల్ కుమార్,ట్రెజరర్ గా వి ఆర్ ఓ,ఎస్.జాన్ బాబు,వైస్ చైర్మన్లుగా జి సతీష్ కుమార్,బి శివరామకృష్ణ, బి సాయి ప్రకాష్,బి వి ప్రసాదరావు,జాయింట్ సెక్రెటరీలుగా కె డి ప్రసాద్, ఎం అచ్యుత్ రావు,జి వెంకన్న పలువురు తహశీల్దార్ కార్యాలయం సిబ్బందిని కార్యవర్గ సభ్యులుగా ప్రజాస్వామ్య బద్ధంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నిక ప్రక్రియలో జేఏసీ చైర్మన్ గాఎన్నికైన కిర్లంపూడి తహశీల్దార్ కూన సాయికిరణ్ మాట్లాడుతూ ఏపీ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ కి అన్ని విధాలా సహకరిస్తానని తెలియజేసారు.జిల్లా కమిటీ తరుపున రాష్ట్ర వీఆర్వోల సంఘం రాష్ట్ర జాయింట్ కార్యదర్శి అనిశెట్టి రామకృష్ణ,ఏపీ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జెఎసి వైస్ చైర్మన్ మల్లేష్ అల్లాడి,కాకినాడ జిల్లా జాయింట్ కార్యదర్శి అవసరాల కిషోర్,కాకినాడ డివిజన్ అధ్యక్షులు మెడిశెట్టి కిషోర్ సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వీఆర్వోలు,వీఆర్ఏలు, సర్వేయర్లు ,తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా సమాజ అభివృద్ధికి తొలిమెట్టు

మండల విద్యాధికారి పి ఆంజనేయులు



**యర్రగొండపాలెం మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం విజ్ఞాన్ జూనియర్ కాలేజ్ ఆవరణంలో ఉచిత ఎంసెట్ కోచింగ్ ప్రారంభించిన మండల విద్యాధికారి పి ఆంజనేయులు మాట్లాడుతూ విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ అధినేత సంద్రపాటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం విజ్ఞాన్ జూనియర్ కాలేజీ ఆవరణంలో ఉచిత ఎంసెట్ కోచింగ్ విస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు రావాలని ఆయన అన్నారు.యర్రగొండపాలెం ఏరియా ఎంతో వెనకబడి ఉన్నదని ఆయన అన్నారు. విద్యాదారనే సామాజిక మార్పు వస్తుందని ప్రముఖ వైద్యురాలు డా. హెమీమా కోచింగ్ నిర్వాహకులను కొనియాడారు, మేము చదువు కొనేటప్పుడు ఇలాంటి అవకాశాలు మాకు రాలేదని ఈ అవకాశాన్ని ప్రతి పేద విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నతమైన శిఖరాలు అందుకోవాలని డాక్టర్లు ఇంజనీర్లు ఉన్నతమైన పదవుల్లో రాణించాలని, విద్య ద్వారానే సామాజిక మార్పు వస్తుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సంద్రపాటి విజయకుమార్ విజ్ఞాన కాలేజ్ డైరెక్టర్ సంపత్ కళాశాల ప్రిన్సిపాల్ నాగార్జున ట్రస్ట్ మెంబర్ నిరీక్షణ జోహార్ బాబు లక్ష్మి పద్మ కాలేజ్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఉగాది మహోత్సవాలలో భాగంగా శ్రీ భ్రమరాంబ దేవికి కైలాస వాహన సేవ మహా దుర్గ అలంకారం






**శ్రీశైలం మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** శ్రీస్వామిఅమ్మవార్లకు కైలాసవాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను కైలాసవాహనసేవపై వేంచేబు చేయించి విశేషపూజాదికాలు జరిపించబడుతాయి. తరువాత గ్రామోత్సవం నిర్వహించబడుతుంది. కైలాసవాహనంపై అధిరోహించిన స్వామిఅమ్మవార్లను దర్శించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని, సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది. మహాదుర్గ అలంకారం ఉత్సవాలలో భాగంగా ఈ రోజు (17.03.2026) అమ్మవారి ఉత్సవమూర్తికి మహాదుర్గ అలంకారం, గ్రామోత్సవం జరుగనున్నాయి. అష్టభుజాలు గల ఈ దేవి శంఖం,చక్రం, గద, పద్మం, త్రిశూలం, ఖడ్గం మొదలైన వాటిని ధరించి దర్శనం ఇవ్వనున్నారు.అదే విధంగా గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంభాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కుణిత, జాంజ్ పథక్ కర్ణాటక డోలు కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు .

# అంతర్ రాష్ట్ర దొంగలు ముఠా అరెస్ట్

పుల్లలచెరువు కమ్మవారిపల్లెలో తాళం పగలగొట్టి 8.25 సవర్ల బంగారం,636,14 గ్రాముల వెండి వస్తువులను దొంగిలించారు





**యర్రగొండపాలెం మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 13వ తేదీన పుల్లలచెరువు మండల కేంద్రంలో జరిగిన భారీ దొంగతనం కేసును యర్రగొండపాలెం సిఐ కె అజయ్ కుమార్ నేతృత్వంలో చాకచక్యంగా ఛేదించారు.రూ.10 లక్షల విలువైన బంగారం,వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని ముద్దాయిలను అరెస్ట్ చేశారు.పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ యు నాగరాజు,సిఐ కె అజయ్ కుమార్ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి కేసు వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా డిఎస్పీ నాగరాజు మాట్లాడుతూ పుల్లలచెరువు కమ్మవారిపల్లెలో నివాసం ఉంటున్న బాధితుడు మెడికొండ వెంకటేశ్వర్లు ఈ నెల 13వ తేదీన ఇంటికి తాళం వేసి పొలంలో పనికి వెళ్లి ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చేసరికి తాళం పగలగొట్టి 8.25 సవర్ల బంగారం,636,14 గ్రాముల వెండి వస్తువులను దొంగిలించారు.బాధితుడు మెడికొండ వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మూడు రోజుల వ్యవధిలోనే కేసు ఛేదించారు.దొంగతనానికి పాల్పడిన తెలంగాణ రాష్ట్రం,నల్గొండ జిల్లాకు చెందిన ముద్దాయిలు కోడావత్ రాజు,వడితే సాయి కిరణ్ ల వద్ద ఉన్న బంగారాన్ని,వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకొని ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు.అలాగే దొంగతనానికి ఉపయోగించిన ఒక కారు కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.మొత్తం నలుగురు వ్యక్తులు దొంగతనానికి పాల్పడగా ఇద్దరిని అరెస్ట్ చేయగా మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు.ఇప్పటికే వీరిపై తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో పలు కేసులు నమోదైనట్లు తెలిపారు.ఈ కేసులో కీలకపాత్ర పోషించి అతి తక్కువ సమయంలో దొంగతనం కేసు ఛేదించిన సిఐ అజయ్ కుమార్,పుల్లలచెరువు ఎస్సై బి సాంబశివరావు,సిబ్బందిని ఎస్పీ విష్ణు వర్ధన్ రాజు,డిఎస్పీ నాగరాజులు ప్రత్యేకంగా అభినందించారు.

# బహుళార్థ సాధక ప్రాజెక్టు పోలవరం

పోలవరం ద్వారా అన్ని రంగాలు అభివృద్ధిఈదేశ అభివృద్ధిలో కీలక స్థానంఈ రాష్ట్ర ప్రభుత్వ కృషి శ్లాఘనీయం









**కాకినాడ మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ను ప్రతి ఒక్కరూ సందర్శించాల్సిన ఆవశ్యకత ఉందని రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి అన్నారు. ప్రాజెక్టు సందర్శన తమ జీవితాల్లో ఒక మధురమైన ఘట్టంగా నిలిచిపోతుందని అన్నారు. భారతదేశ అభివృద్ధిలో ఆంధ్ర అగ్రస్థానంలో నిలబడుతుందన్న ఆత్మ విశ్వాసాన్ని కృష్ణకుమారి వ్యక్తం చేశారు. ఈ పోలవరం ప్రాజెక్టు ఎంతో సహకరిస్తుంద ని భవిష్యత్ తరాలకు ఆధునిక దేవాలయం గాను జాతీయస్థాయిలో ప్రత్యేక ప్రాజెక్టుగా నిలబడే పోలవరాన్ని నిర్మించడంలో జాతీయ అంతర్జాతీయ ఇంజనీర్ల ప్రతిభను మనం స్వయంగా దర్శించుకునే అవకాశం ఉ óటుందని ఆమె అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సభ్యుల బృందం ఒకేషనల్ టూర్ లో భాగంగా పోలవరం ప్రాజెక్టుకు సెక్రటరీ డాక్టర్ సానా ప్రవీణ్ ఆధ్వర్యంలో అద్భుతంగా జరిగింది. ఈ బ్రందానికి క్లబ్ అధ్యక్షులు డా. గోపినాథ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పర్యటన క్లబ్ చరిత్రలో విజ్ఞానవిహారయాత్రగా కొత్త సేవాకార్యక్రమంగా లిఖించబడుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు యొక్క ఆవశ్యకతను మరియు బహుళ ప్రయోజనాలను ప్రాజెక్టు పూర్వపు విశ్రాంతి సీనియర్ ఇంజనీర్ సానా నాగేశ్వరరావు సభ్యుల బృందానికి వివరించడమే కాక ఆయా విభాగాల తాలూకు లక్ష్యాలను, నిర్మాణ శైలి మరియు ప్రయోజనాలను, కట్టడాలను చూపిస్తూ విశ్లేషించారు. వచ్చే సంవత్సరం ఈ ప్రాజెక్టు పూర్తి అవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడమే కాక కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు ప్రాజెక్టు నిర్మాణ ప్రగతిని వివరిస్తూ ముఖ్యమంత్రి చేస్తున్న కార్యక్రమాలు తప్పక ఫలిస్తాయని ఇంజనీర్ సానా నాగేశ్వరరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రాజెక్టు చూసే భాగ్యం ఈ తరానికి మాత్రమే కలిగిందని రానున్నవారికి వాటి ప్రయోజనాలు అందుతాయి అన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ మోడల్ హౌస్ చూపిస్తూ గోదావరి నీటి ప్రవాహానికి పోలవరం నిర్మాణ కార్యక్రమాలను దృశ్య రూపంలో నాగేశ్వరరావు చూపిస్తూ వివరించారు. తొలుత పోలవరం హెలిపాడ్ వ్యూ పాయింట్ నుండి పోలవరం ప్రాజెక్టును సభ్యుల బ్రందం చూశారు. తరువాత ప్రాజెక్టు ఇంజనీర్ల సహకారంతో ఆంధ్రుల జీవనాడి ప్రపంచంలోనే అతి పెద్దదైన పోలవరం ప్రాజెక్టు మీదకు వెళ్లి హైడ్రాలిక్ గేట్లు నీటి విలువ సామర్థ్యం ఎన్ని లక్షల ఎకరాలు పంట భూములకు నీరు అందుతుంది, ఎంత విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. దేశవ్యాప్త జల రవాణా ఏ రకంగా అనుసంధానించబడుతుంది మొదలగు విషయాలు అన్నీ వివరించారు. ఈ ఆనకట్ట కుడి కాలువలు రెండు టన్నుల్స్ నుండి కొండ దాటి అనేక భూములను సస్యశ్యామలం చేసుకుంటూ కృష్ణా నదిలో కలుస్తాయి. అలాగే ఎడమ కాలువ టన్నల్ లేకుండా ఓపెన్ గా రవాణా కోసం లాకులు ఏర్పాటు చేయబడింది ఈ కాలువ విశాఖపట్నం వరకు ప్రవహించి పంట భూములను సస్యశ్యామలం చేయడమే కాకుండా పరిశ్రమల అవసరాలను ప్రజలకు తాగునీటిని కూడా అందిస్తుంది. పర్యావరణ హితం అయిన ఈ బహుళార్థ సాధక ప్రాజెక్టు ఎడమవైపు చేపలకు ఎగువకు ఎగబాకే ఫిష్ లేదార్ అనే సన్నని అంచలంచలా మార్గమును ఏర్పాటు చేసారు. ఇది దిగువ ప్రాజెక్టు గోదావరి నుండి ఎగువ ప్రాజెక్టు రిజర్వాయర్ కు చేపలు చేరుకొనడానికి సహజసిద్ధమైన ఏర్పాటు తద్వారా మత్స్య సంపద ఎగువ రిజర్వాయర్లు అపరిమితంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. చివరగా రిజర్వాయర్ నుండి టన్నెల్స్ ద్వారా దిగువ గోదావరిలోకి నీరు ప్రవహించే మధ్యలో 12 విద్యుత్ ఉత్పత్తి చేసే టర్బైన్లు ఏర్పాటు చేయుచున్నారు. వీటి ద్వారా 960 మెగావాట్ల నిరంతర జలవిద్యుత్తు ఆంధ్ర ప్రదేశు కు లభించనుంది. ఈ ప్రాజెక్టు సుమారుగా 80 శాతం పూర్తి అయినదని మరొక 20 శాతం 2027 లో పూర్తి అవుతుందని అన్నారు. ఈ బహుళార్థ సాధక ప్రాజెక్టు ఆంధ్రుల 80 సంవత్సరాల కల అని అక్కడి ఉద్యోగులు తెలియజేశారు తప్పక చూడదగిన ఒక ఇంజనీరింగ్ అద్భుతం. కార్యక్రమంలో చిరంజీవి రెడ్డి డి ఏ ఎన్ ప్రసాద్ వర్మ, చెలికాని సూర్యారావు, జోగాచందర్రావు (చందు) మోహన్ రావు, ధన సాగర్ ప్రసాద్, గోవిందరాజులు, సత్యమూర్తి .వై ఎస్ ఎన్. సుబ్రహ్మణ్యేశ్వర రావు తోపాటు పలువురు పాల్గొన్నారు.

# సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై శ్వేత పత్రం విడుదల చేయాలి

దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ డిమాండ్....



**భువనగిరి మార్చి 17. (అఖండభూమి న్యూస్):** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌ఎంపీఎస్) ఎవరిది రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారంనాడు దళిత హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా సమితి సమావేశం కాశపాక దయాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో ప్రతి సంవత్సరం ఎస్సీ, ఎస్టి సబ్ ప్లాన్ కోసం వేలకోట్ల రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ, ఆ నిధులు దళితులు, ఆదివాసీల అభివృద్ధికి ఖర్చవుతున్నాయా లేదా అనే విషయంపై స్పష్టత లేకపోవడం ఆందోళనకరమని అన్నారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం దళితులు, ఆదివాసీల జనాభా శాతానికి అనుకూలంగా నిధులు కేటాయించి, ఆవర్గాలకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, గృహాలు, భూమి పంపిణీ వంటి రంగాలలో అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని కోరారు. సబ్ ప్లాన్ నిబంధనలకు వ్యతిరేకంగా అనేక శాఖలో ఈ నిధులను ఇతర పథకాల కింద చూపించడం, ఖర్చు చేయకుండా నిల్వ చేయడం జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ దళితులకు నేటికి విద్య, ఉపాధి, ఆర్థిక రంగాలలో తీవ్ర వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎస్సీ, ఎస్టి సబ్ ప్లాన్ రైతులకు నిధులు వారికి అవసరమని అన్నారు. అయినప్పటికీ ఈ నిధుల వినియోగంలో ప్రభుత్వం పారదర్శక పాటించకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే గత సంవత్సరాలలో సబ్ ప్లాన్ కింద కేటాయించిన నిధుల మొత్తం, ఖర్చు చేసిన మొత్తం, మిగులు నిధులు, ఏ పథకాలకు ఖర్చు అయ్యాయి అన్న వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లింపులు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులు, ఆదివాసుల అభివృద్ధికి ఈ నిధులు పూర్తిగా వినియోగించేలా ప్రభుత్వం పారదర్శక పాటించాలని సూచించారు. దళితుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టి సబ్ ప్లాన్ నిధులపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి, జిల్లా నాయకులు ఇంజ హేమలత, భాగ్య, కొమ్ము బాల నరసింహ, లింగస్వామి, మాల పోచయ్య, చెడే సురేందర్, శాంతి కుమార్, రమేష్, స్వామి, మనోహరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి ఒకటి-నిర్మాణం మరొకటి

-చర్యలు చేపట్టని టౌన్ ప్లానింగ్ అధికారులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ వమార్చి 17 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని జిరాయత్ నగర్ పిప్రీకి వెళ్లే ప్రధాన రహదారి పక్కన మున్సిపల్ కార్యాలయం నుండి గృహ నిర్మాణానికి అనుమతి తీసుకుని, మూడు కమర్షియల్ మడిగెల నిర్మాణం చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణంలోని 14వ వార్డు జిరాయత్ నగర్ పిప్రికి దారిలో మూడు మడిగేలను నిర్మించారు. ఆరు నెలల క్రితం ఇంటి యజమాని మడిగేలను నిర్మించారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. వాస్తవానికి మడిగెలను నిర్మించడానికి టిఎస్ బిపాస్ లో అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అనుమతి తీసుకున్న తర్వాత పన్నులు చెల్లించి మడిగెలను నిర్మించాలి. అయితే ఇంటి యజమాని గృహ నిర్మాణానికి అనుమతి తీసుకుని మడిగెల నిర్మాణానికి అనుమతి తీసుకోకుండానే నిర్మించినట్లు తెలిసింది. ఈ మడిగెల నిర్మాణం విషయమై టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలి. నిబంధనలకు విరుద్ధంగా మడిగెల నిర్మాణం చేసిన టౌన్ ప్లానింగ్ సెక్షన్లో చర్యలు చేపట్టే నాధుడు కరువయ్యారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతి లేకుండా మడిగెల నిర్మాణం చేసిన యజమానికి భారీగా జరిమాన వేయాలని కాలనీవాసులు వార్డు ప్రజలు కోరుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో 'పెండ్యాల వారి పంచాంగం' ఆవిష్కరణ...!

నల్లగొండ జిల్లా ప్రజలకు శుభం కలగాలని కాంక్షించిన డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత



**నల్లగొండ జిల్లా మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** రాబోయే శ్రీ పరభవ నామ సంవత్సర (2026-2027) కాలగమనాన్ని తెలియజేసేలా రూపొందించిన "పెండ్యాల వారి పంచాంగాన్ని" నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు ఈరోజు జిల్లా కేంద్రంలో ఘనంగా ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పున్న కైలాష్ నేత మాట్లాడుతూ ఈ క్రింది ముఖ్య అంశాలను ప్రస్తావించారు : సంప్రదాయ పరిరక్షణ : తెలుగు వారి జీవన విధానంలో పంచాంగానికి విడదీయలేని సంబంధం ఉందని, శుభకార్యాల నుండి వ్యవసాయ పనుల వరకు ప్రతి అడుగులోనూ పంచాంగం దిక్సూచిలా పనిచేస్తుందని పేర్కొన్నారు..ప్రజలకు మేలు : పెండ్యాల వారి పంచాంగం అత్యంత ఖచ్చితత్వంతో, సామాన్య ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యేలా ఉండటం అభినందనీయమని కొనియాడారు..శుభాకాంక్షలు : కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,ఐశ్వర్యంతో ఉండాలని, ముఖ్యంగా రైతాంగానికి ఈ ఏడాది అత్యంత లాభదాయకంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు..ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు,ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, పలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## 9 పూర్తి అయనవారికి పదో తరగతి బ్రిడ్జ్ కోర్సు తప్పనిసరి ఎంఈఓ ఆంజనేయులు



**యర్రగొండపాలెం మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 9వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు పదో తరగతి బ్రిడ్జ్ కోర్సును తప్పనిసరిగా నిర్వహించాలని మండల విద్యాధికారి ఆంజనేయులు సూచించారు. పదో తరగతి విద్యార్థులకు బలమైన పునాది ఏర్పడేందుకు బ్రిడ్జ్ కోర్సు ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు. అందువల్ల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అందరు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ కోర్సు ద్వారా పాఠ్యాంశాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించేలా విద్యార్థులను సిద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతి పాఠశాలలో ప్రణాళికాబద్ధంగా క్లాసులు నిర్వహించి, విద్యార్థుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, బ్లూప్రింట్ ,10వ తరగతి పరీక్ష పేపర్ విశ్లేషణ,అవసరమైన చోట రిమీడియల్ బోధన కూడా అందించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ బ్రిడ్జ్ కోర్సును విజయవంతంగా అమలు చేయాలని ఎంఈఓ ఆంజనేయులు కోరారు. వై పాలెం, ఉర్దూ పాఠశాల సందర్శించి విద్యార్థులకు, ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 23 వరకు జరిగే బ్రిడ్జి కోర్సు అవశ్యకతను, ఆంజనేయులు తెలిపారు. వేసవి సెలవులు వృధాచేయకుండా కష్టపడి చదవాలి అని చెప్పారు ఈ కార్యక్రమంలో . జయ ప్రసాదు, బాధరయ్య, ఉపాధ్యాయులు శ్రీదేవి, యోగా నాయక్, రజనీ పాల్గొన్నారు. అంతకు ముందు అంకారావు ఆద్వర్యం లో ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఫిజియోథెరపి క్యాంపు నిర్వహించి విద్యార్థులకు తల్లితండ్రులకు సూచనలు చేసినట్లు ఆంజనేయులు తెలిపారు

## రంజాన్ తోఫాను అందజేసిన తాసిల్దార్, మార్కెట్ కమిటీ చైర్మన్



**తుర్కపల్లి మార్చి 17. (అఖండభూమి న్యూస్):** రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సూచనల మేరకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో నాడు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో సోమవారం నాడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లింలకు రంజాన్ తోఫాను తాసిల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి తోఫాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి, తుర్కపల్లి సర్పంచ్ సోమల్ల వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచులు, రెవిన్యూ సిబ్బంది, మజీద్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ ఇళ్లను ఇతరులకు అద్దెకు ఇస్తే రద్దె

మంత్రి పొంగులేటి...



**హైదరాబాద్ మార్చి 17. (అఖండభూమి న్యూస్):** ప్రభుత్వం పేదలకు ఇస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉండని, అద్దెకు ఇస్తున్న వారికి నోటీసులు ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు ఆయన అధికారులతో మాట్లాడుతూ మే ఒకటి నుంచి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సూచించారు. లబ్ధిదారులు నోటీసులకు స్పందించకపోతే, సదర్ ఇళ్లను రద్దు చేయాలని ఆదేశించారు. వాటిని అర్హులైన పేదలకు కేటాయించాలని చెప్పారు. నోటీసులకు స్పందించిన వారితో తాము నివాసాలలో ఉంటామని, ప్రభుత్వానికి అప్పగిస్తామని లిఖితపూర్వకంగా వ్రాయించుకోవాలని సూచించారు.

## నలంద పాఠశాలలో ఇన్ఫినిటీ నేర్చుకో జీనియస్ ఒలంపియాడ్- స్కాలర్షిప్ పరీక్ష



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, భారతదేశంలోని విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే ప్రముఖ వేదిక అయినా నేర్చుకో జీనియస్ ఒలంపియాడ్, స్కాలర్షిప్ పరీక్ష మామిడిపల్లిలోని నలంద పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ పరీక్షలో నాలుగవ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు మరియు విద్యా ప్రతిభను పెంపొందించడం ఈ పరీక్ష ప్రధాన ఉద్దేశమని, నేర్చుకో జీనియస్ నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న ఇతర విద్యార్థులతో పోటీపడే అవకాశాన్ని పొందారన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ, ఎంతో ఉత్సాహంగా పరీక్ష రాశారని పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, పరీక్ష రాయడానికి సహకరించిన విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే సామేల్ ఇంటిపై దాడి పిరికిపంద చర్య...!

పులిగిల్ల బాలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** బడుగు, బలహీన వర్గాల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేసే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఇంటిపై బీజేపీ కార్యకర్తలు, నాయకులు దాడి చేయడం పిరికిపంద చర్య అని టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య అన్నారు..మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఇటీవల గాంధీ భవన్ లో బ్రాహ్మణులపై ఎమ్మెల్యే మందుల సామేల్ గారు చేసిన వ్యాఖ్యలు కొంతమంది మనోభావాలను దెబ్బతీశాయని తెలిసిన వెంటనే ఆయన వివరణ ఇచ్చినప్పటికీ, మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టే విధంగా సామేల్ ఇంటిపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు..అలాగే ఈ దాడి వెనుక కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గారు ఉన్నారని ఆరోపిస్తూ, ఆయనను కేంద్ర ప్రభుత్వం వెంటనే మంత్రివర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు..

## క్రీడ పాఠశాలలకు విద్యార్థుల ఎంపికను ప్రారంభించిన ఎంఈఓ లక్ష్మి...



**ఆలేరు మార్చి 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులను క్రీడా పాఠశాలల ఎంపిక కార్యక్రమం మంగళవారం నాడు ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగింది. కార్యక్రమానికి ఆలేరు ఎంఈఓ ఎర్ర లక్ష్మి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రీడా పాఠశాలలో ప్రవేశం పొంది, క్రీడాకారులుగా తయారు కావాలని కోరారు. మండలం నుండి 42 మంది బాల బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్, మాదాని జోసెఫ్, కవిత, రీటా, వసంత కుమారి, నాగలక్ష్మి, చిట్టిబాబు, తిరుపతి రెడ్డి, దశమంత రెడ్డి, సుదర్శన్, అంజయ్య, పూర్వపు వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

## ఒక నిజం అర్థమైంది.. డబ్బు పేరు ఆస్తినా..?



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి;మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** 4,85,56,75,90,000? విలువైన ఆస్తి కలిగిన భారత స్టాక్ మార్కెట్ 'బిగ్ బుల్' 'రాకేష్ ఝున్‌ఝున్‌వాలా., మరణానికి ముందు చెప్పిన సందేశం. జీవితంలో నేను ఎంతో డబ్బు సంపాదించాను, విజయ శిఖరానికి చేరుకున్నాను. కానీ ఆసుపత్రి మంచంపై పడుకున్నప్పుడు ఒక నిజం అర్థమైంది - డబ్బు, పేరు, ఆస్తి చివరికి పనికిరావు. మనం కారు నడపడానికి లేదా డబ్బు సంపాదించడానికి ఎవ్వరినైనా నియమించుకోవచ్చు., కానీ బాధను భరించడానికి లేదా మరణాన్ని ఎదుర్కొనడానికి ఎవ్వరినీ నియమించుకోలేం. ం పెద్దయ్యాక ఒక విషయం గ్రహిస్తాం - 300 రూపాయల గడియారం అయినా, లక్షల గడియారం అయినా సమయం ఒకటే చూపిస్తుంది. చిన్న ఇల్లు అయినా పెద్ద ఇల్లు అయినా ఒంటరితనం ఒకటే. 5 లక్షల కారు అయినా 50 లక్షల కారు అయినా గమ్యం ఒకటే.

**అందుకే..;**

నిజమైన ఆనందం డబ్బులో కాదు.; కుటుంబం, స్నేహితులు, ప్రేమ మరియు ఆరోగ్యంలో ఉంటుంది. మీ పిల్లలను కేవలం ధనవంతులుగా కాకుండా సంతోషంగా జీవించడం నేర్పండి.

జీవితాన్ని అర్థం చేసుకునే..! మూడు ప్రదేశాలు...

ఆసుపత్రి:ఆరోగ్యం విలువ తెలుస్తుంది.

జైలు:స్వేచ్ఛ విలువ తెలుస్తుంది.

శ్మశానవాటిక: జీవితం తాత్కాలి కమని తెలుస్తుంది. అందుకే కుటుంబాన్ని ప్రేమించండి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలపండి, వినయంగా జీవించండి. చివరికి మనతో ఉండేది డబ్బు కాదు - మంచి సంబంధాలు ,ప్రేమ మాత్రమే.!

## తిరుమలనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న బిక్షమయ్య



**బొమ్మలరామారం మార్చి 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని చీకటి మామిడి గ్రామంలో గల శ్రీ తిరుమలనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి కరుణ కటాక్షంతో నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్వామి వారి భక్తులు, తదితరులు పాల్గొన్నారు....

## హైదరాబాదులో "ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రస్థాయి" ఎన్నికలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ వాసవి సేవా కేంద్రంలో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రస్థాయి ఎన్నికలు 13 సంవత్సరాల తర్వాత మంగళవారం నిర్వహించారు, మాజీ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ , మిడిదొడ్డి శ్యాంసుందర్ లు ఎన్నికల బరిలో నిలిచారు. ఎన్నికలలో రాష్ట్రస్థాయి కౌన్సిల్ మెంబర్లుగా బిబిపేట నుండి భాశెట్టి నాగేశ్వర్ , దోమకొండ మండలం నుండి గజవాడ శ్రీకాంత్ గారు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఎస్సీ సామాజిక వర్గానికి ఎలక్ట్రికల్ వాహనాలను సబ్సిడీపై పంపిణీ

**ఆలేరు మార్చి 17. (అఖండభూమి న్యూస్):** జిల్లా కలెక్టర్ సూచనలతో జిల్లా షెడ్యూలు కులముల సేవ సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులముల కార్యాచరణ 2025-26 సంవత్సరానికి గాను అర్హులైన ఎస్సీకులాల అర్జిదారులకు సబ్సిడీపై విద్యుత్ ద్విచక్ర వాహనాలు, విద్యుత్ మూడు చక్రల వాహనాలు, సోలార్ యూనివర్సల్ పంప్ సెట్ మరియు వ్యవసాయ సంబంధిత పరికరములు ఇస్తున్నామని ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మంగళవారం నాడు ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్జిదారులు దరఖాస్తును **https://tgobss.chg.gov.in** ఆన్లైన్లో తేది: 17.03.2026 నుండి 24.03.2026 లోపల నమోదు చేసుకోవలని తెలిపారు. ఓబిఎంఎంఎస్ లో పూర్తిచేసిన దరఖాస్తులు అర్జీదారుడు డౌన్లోడ్ చేసుకొని మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని లబ్ధిదారులకు సూచించారు....

## అధికారుల తీర్పు నిరసనగా పెట్రోల్ బాటిల్ తో కలెక్టర్ భవనం పైకి ఎక్కిన యువకుడు....



**ధర్మసాగర్ మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** తమ భూమిని ఇతరుల పేరిట అక్రమంగా పట్టా చేశారని ఆరోపిస్తూ ఓ యువకుడు పెట్రోల్ బాటిల్ తో కలెక్టర్ కార్యాలయం భవనం పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేస్తూ, ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సందర్భంగా యువకుడు మాట్లాడుతూ ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అన్నారు. వివరాలలోకి వెళ్తే ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన పయ్యావుల సాంబరాజు సోమవారం పెట్రోల్ బాటిల్ తో హనుమకొండ కలెక్టరేట్ పైకి ఎక్కి ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు సర్ది చెప్పి యువకుడిని కిందికి దించారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ ధర్మసాగర్ లోని సర్వే నంబర్? 1146/ఏలోని తమ భూమిని తహసీల్దార్? ఇతరుల పేరు మీద పట్టా చేశాడని ఆరోపించాడు. ఈ విషయమై గతంలో కలెక్టరేట్ లో ఫిర్యాదు చేశామని తెలిపాడు. అక్రమ పట్టా పొందిన వారు భూమిలోకి వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సీఐకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అన్నారు, తనకు అన్యాయం చేసిన అధికారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్? చేశాడు. అనంతరం పోలీసులు బాధితుడిని కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ వద్దకు తీసుకెళ్లారు. బాధితుడి వినతిపత్రాన్ని పరిశీలించి, చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు....

## కొత్తపల్లిలో ఘనంగా బీరప్ప పండగ ఉత్సవాలు

కొత్తపల్లిలో కొత్త కల సంతరించుకున్న బీరప్ప ఉత్సవాలు..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ బీరప్ప ఉత్సవాలు కురుమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13 నుండి ప్రారంభమైంది. శ్రీ బీరప్ప ఉత్సవాలకు కొత్తపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాలకు భక్తులు తండోపతండాలుగా భారీ సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం ఆవరణలో భక్తులకి కురుమ సంఘం వారు సకల సౌకర్యాలు కల్పించారు. మంగళవారం ఊళ్లే వేషాలు, ఎల్లమ్మ కథ తో అందరినీ ఆకట్టుకున్నారు. 18న గారేడి ఆట, 19 న నాగేల్లి కథ, సళ్ళల్లో చేసుడు, 20న బయ్యన్న పండగ, బీరప్ప ఒడి బియ్యం పోయడం జరుగుతుందన్నారు. ఈ పండుగను దృష్టిలో ఉంచుకొని భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కురుమ సంఘం వారు ఉన్నట్లు తెలిపారు.

## క్రీడా సామాగ్రి కోసం మేరా యువభారత్ కు దరఖాస్తు చేసిన సంతోష్ యూత్ అసోసియేషన్....



**ఆలేరు మార్చి 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు పరిధిలోని సంతోష్ నగర్ కు చెందిన సంతోష్ యూత్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం నాడు మేరా యువభారత్ నల్లగొండకు క్రీడా సామాగ్రి కోసం దరఖాస్తు అందజేశారు. మేరా న్యూ భారత్ నల్లగొండ వారి నిర్వహించే యువత అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని యువతకు ప్రభుత్వం అందించే సహాయ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల మండల సమితి అధ్యక్షులు తాళ్లపల్లి మహేష్, సంతోషి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బొట్ల రంజిత్, ప్రముఖ పాత్రికేయులు మంచన మల్లేష్, యువజన సభ్యులు వంశీ, సుకృత్, ఎస్కే మహమూద్, శ్రీకాంత్, శివ ప్రసాద్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ప్రజల మధ్య సామరస్యాన్ని నిర్మిద్దాం

సోషల్ వర్క్ డే లో వక్తల పిలుపు ..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ సామాజిక సేవ దినోత్సవంను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ కామారెడ్డి శ్రీ మధు మోహన్ మాట్లాడుతూ. ఈ విషయాలు తెలిపారు. ముందుగా వారు వృత్తులలో సామాజిక సేవ వృత్తి గొప్ప వృత్తిగా ప్రశంసించారు ఈ మహోన్నతమైన వృత్తి సాధన చేయడానికి విద్యార్థులకు సేవా దృక్పథం కలిగి ఉండాలి అని కోరారు. ఈ సామాజిక సేవ కలిగి ఉండాలంటే నిబద్ధత శ్రద్ధ కలిగి ఉండాలన్నారు. ప్రపంచ సామాజిక సేవ దినోత్సవం యొక్క ప్రధాన అంశం "ఆశను సామరస్యాన్ని కలిసి నిర్మిద్దాం: విడిపోయిన సమాజాన్ని ఏకం చేసేందుకు 'హరంబీ' పిలుపు హరంబీ' అనేది కెన్యా యొక్క జాతీయ నినాదం , సాంస్కృతిక భావన. దీని అర్థం అందరూ కలిసికట్టుగా పని చేయడం అన్నారు. క్యాంపస్ ప్రిన్సిపల్ డా .సుధాకర్ గౌడ్ ఉమ్మడి సహకారం ఐక్యత గురించి వివరించి మాట్లాడారు. మై భారత్ కామారెడ్డి కోఆర్డినేటర్ శైలి యువత గురించి మాట్లాడుతూ. సేవా భావాన్ని సమాజంలో అందరిని ఒక తాటిపై తీసుకురావడానికి తోడ్పడ్డారు గుర్తు చేశారు. యువత కలిసికట్టుగా పనిచేస్తే వసుదైక కుటుంబం సాధ్యమవుతుంది అన్నారు. డా.అంజయ్య హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ మాట్లాడుతూ. సామాజిక న్యాయం,మానవ గౌరవం అనేది సమాజంలో ప్రజల భాగస్వామ్యంగా ఉన్నప్పుడే ఏ సమాజమైనా అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ మధు మోహన్ జెండా ఊపి ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి , డాక్టర్ నర్సయ్య డాక్టర్ యాలాద్రి ,డాక్టర్ రమాదేవి, డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ సబిత,డాక్టర్ హరిత, డాక్టర్ ఇంద్రకరణ్ ,డాక్టర్ నాగరాజ్ పాల్గొన్నారు. అలాగే సోషల్ వర్క్ స్టూడెంట్స్ ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## కాసిపేట ఒకటవ గనిపై ధర్నా కార్యక్రమం



**బెల్లంపల్లి మార్చి 17(అఖండ భూమి న్యూస్):** కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంగళవారం కాసిపేట 1వ గని యందు ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా చేసి గని మేనేజర్ సతీష్ కు మెమొరండం ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్,పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ...సింగరేణి కార్మికులకు సమస్యల,పరిష్కారానికి అనేకసార్లు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్న యాజమాన్యం వైఖరిని ఖండిస్తున్నామన్నారు.మెడికల్ బోర్డు పాత పద్ధతిలో కొనసాగించి అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.సొంతింటి పథకం త్వరగా అమలు చేసి కార్మికులకు కట్టుకోడానికి భూమి అలాగే డబ్బులు సమకూర్చాలన్నారు.పేస్ట్ పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే చెల్లించాలన్నారు.సింగరేణి కి రావలసింది 50 వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలన్నారు.డిస్మిస్ అయిన కార్మికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు.మారు పేర్లు పెండింగ్లో పెట్టిన వారి వెంటనే క్లియర్ చేసి ఉద్యోగాలు ఇవ్వాలి.ఎన్-1 సర్కులర్ రద్దుచేసి పాత విధానమే కొనసాగించాలి.నూతన బొగ్గు బ్లాకులు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలి సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలి.ఓర్ మెన్స్,సర్దార్,ఎలక్ట్రికల్, మెకానికల్,సూపర్వైజర్స్ క్లర్క్స్ వివిధ డిజిగ్నేషన్లో ఉన్న వారందరికీ క్యాడర్ స్కీం అమలుపరచాలి.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోలలు రద్దుచేసి పాత చట్టాలని అమలు చేయాలన్నారు.ఈ సమస్యలపై సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో శనివారం చేయడం జరిగింది,అలాగే నేడు సేవ్ సింగరేణి ప్రచార జాత శ్రీరాంపూర్ నుండి ప్రారంభమే అవుతుందన్నారు.ఈ జాతకు ముఖ్య అతిథులుగా కొత్తగూడెం శాసనసభ్యులు యూనియన్ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ కోననేని సాంబశివరావు,యూనియన్ అధ్యక్షులు స్వాస్థ్య వేజ్ బోర్డు సభ్యులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య, యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్,సెంట్రల్ నాయకులందరూ విచ్చేయించి ప్రారంభించి అన్ని ఏరియాలో ప్రచారం నిర్వహించుకొని కార్మికులను చైతన్యం చేస్తూ మైన్స్ డిపార్ట్మెంట్స్ కాలనీలలో సింగరేణి పరిస్థితులు అవగాహన తెలియజేస్తూ ఈనెల 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముట్టడి ధర్నా కార్యక్రమం జరుగుతుందని,కార్మికులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ జి.రంజిత్ కుమార్, యస్.అశోక్,చౌడ లింగయ్య,బియ్యాల రాజన్న.సీట్ కమిటీ సభ్యులు కామెర రాములు,ఆంజనేయులు,సతీష్ తదితరులు పాల్గొన్నారు...

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం







**ఆలేరు మార్చి 17. (అఖండభూమి న్యూస్):** రైతులకు జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామంలోని రైతు వేదికలో గుండ్లగూడెం, మంతపురి గ్రామ రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. తమ ఇంటి వరకు ఆహార ఉత్పత్తులను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను భోజనంగా స్వీకరించడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ అధికారి రాజా నరేందర్, మంతపురి సర్పంచ్ సతీష్, గుండ్లగూడెం సర్పంచ్ ఏసిరెడ్డి మంజుల మహేందర్ రెడ్డి, మంతపురి ఉప సర్పంచ్ స్వామి, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, కృషి సఖీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25న ఆర్మూర్ తై బజార్ వేలంపాట

-నిర్మల్ లో తై బజార్ వేలంపాటను రద్దు చేసిన మున్సిపల్ పాలకవర్గం..?

-ఆర్మూర్ లోను రద్దు చేయాలని వ్యాపారులు, బీఆర్ఎస్ నాయకుల డిమాండ్..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఈనెల 25న 2026-2027 కు సంబంధించ పెరికిట్, కోటార్మూర్, మామిడిపల్లి తై బజార్, వారపు సంత (అంగడి) మరియు రోజువారి తై బజార్ వేలంపాటను నిర్వహించేందుకు మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. ఈ వేలం పాటలో పాల్గొనాలనుకునే తై బజార్ కాంట్రాక్టర్లు బ్యాంకు లో ఐదు లక్షల డిడి చెల్లించాలని 12 లక్షల విలువ చేసే ఇంటి వాల్యుషన్ లేదా అగ్రికల్చర్ వ్యవసాయ భూమి 12 లక్షలకు తగ్గకుండా వ్యాల్యూషన్ తాసిల్దార్ చే ధ్రువీకరించిన సర్టిఫికెట్ జతపరచి మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 24 సాయంత్రం ఐదు గంటల వరకు సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారి సెల్: 6281796603 నీ సంప్రదించాలని ఆయన కోరారు.

**నిర్మల్ తరహా ఆర్మూర్లోనూ రద్దు చేయాలి**

పక్కనున్న నిర్మల్ జిల్లా కేంద్రంలో నూతన మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటయ్యాక తై బజార్ను రద్దు చేశారని, ఆర్మూర్ లోను ఇదే తరహా రద్దు చేయాలని వ్యాపారులు, రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూజ నరేందర్ డిమాండ్ చేశారు. తై బజార్ కాంట్రాక్టర్లు రైతుల వద్ద మున్సిపల్ నిబంధనల ప్రకారం కాకుండా అక్రమంగా అధిక డబ్బును వసూలు చేస్తున్నారని, అధికారులు కాంట్రాక్టర్ అడుగులకు, మడుగులు ఒత్తుతున్నారని ఆయన ఆరోపించారు. చిరు వ్యాపారుల నడ్డి విరుస్తున్న ఆర్మూర్ తై బజార్ను రద్దు చేయాలని, లేనిపక్షంలో రైతులు, చిరు వ్యాపారులతో కలిసి ఉద్యమం చేస్తామని పూజ నరేందర్ మున్సిపల్ అధికారులకు హెచ్చరించారు.

## ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసిన సర్పంచ్ జీడిపల్లి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను గ్రామ సర్పంచ్ శ్రీ జీడిపల్లి నర్సింహా రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి, టీచర్ల హాజరు పట్టిక , విద్యార్థుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. చిన్నారులకు, మధ్యాహ్న భోజన పథకం అమలు విధానాన్ని పరిశీలించి, భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సర్పంచ్ తో పాటు కొంతమంది పాలకవర్గం సభ్యులు భోజనం చేశారు. అభిప్రాయాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ సెంటర్ కు రెండు ట్యూబ్ లైట్లు పెట్టిస్తాను హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ శైలజ మేడం, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ రామ్మోహన్ రావు , ఉపసర్పంచ్ కోల బాలాగౌడ్, జిపి పాలకవర్గం సభ్యులు, పంచాయతీ కార్యదర్శి లావణ్య పాల్గొన్నారు.

## చండూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడి రాజీనామా...!





**చండూరు మండలం మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** చండూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు..ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తన వ్యక్తిగత కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నానని వెల్లడించారు..తనకు అప్పగించిన బాధ్యతలను ఇంతకాలం నిర్వహించే అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు..తన రాజీనామాను ఆమోదించాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరారు...

# వేల మంది పోటీపడ్డ దేవుడు మీకే అవకాశం ఇచ్చారు దానిని సద్వినియోగపరచుకోండి...!

మహిళా అంటే ఆదిపరాశక్తి చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఎన్నికైన మహిళ కౌన్సిలర్లు ఈ ఐదు సంవత్సరాలలో చౌటుప్పల్ ఎటువంటి సమస్య లేకుండా అభివృద్ధి చేయాలి

కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి

వేసవి ముంచుకొస్తోంది చౌటుప్పల్ పట్టణంలో తాగునీటి ఎద్దటి లేకుండా చూసుకోవాలి

నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సూచన

అనంతరం మున్సిపల్ కార్యాలయంలో లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ









**చౌటుప్పల్ మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ని చైర్మన్ ఛాంబర్ లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ మొగదాల పావని రమేష్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులకు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు పండితులు, పాలకవర్గం సభ్యులు..అనంతరం ఛాంబర్ లో చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ గారి ని కుర్చీలో కూర్చోబెట్టి సన్మానించి ఆశీర్వదించారు మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి,ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి అందరిని అభినందిస్తూ ఎన్నికల సమయంలో రాజగోపాల్ రెడ్డి పడిన కష్టాన్ని వివరిస్తూ...చౌటుప్పల్ మున్సిపాలిటీలో చాలామంది మహిళలు గెలిచారని మహిళా అంటే ఆదిపరాశక్తి అని అత్యంత శక్తివంతురాలని ఆ శక్తి తో ఈ ఐదు సంవత్సరాలలో చౌటుప్పల్ మున్సిపాలిటీ లో వున్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేసి చూపించాలన్నారు.. వేలమంది పోటీపడితే మీకు మాత్రమే దేవుడు అవకాశాన్ని కల్పించాడని అవకాశాన్ని ప్రతి ఒక్క కౌన్సిలర్ సభ్యులుగా పరుచుకోవాలని సూచించారు....వేసవి ముంచుకొస్తున్న తరుణంలో చౌటుప్పల్ పట్టణంలో తాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని పాలకవర్గాన్ని సూచించారు మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,అనంతరం మున్సిపల్ కార్యాలయంలో 46 మంది లబ్ధిదారులకు 46 లక్షల 5336 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు...

# సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశా వర్కర్ల కామారెడ్డి కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

భారీకేట్లను పక్కకు జరిపి గేటు వద్ద ఆందోళన నిర్వహించిన ఆశ వర్కర్లు, సిఐటియు నాయకులు..

పోలీసుల దాడిలో గాయపడ్డ ఆశా వర్కర్లు..

సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు డిమాండ్ ..







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. ధర్నాకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో ఆశ వర్కర్లు సిఐటియు నాయకులు భారీ కేట్లను తోసేసి కలెక్టరేట్ గేటు ముందుకు చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగి పలువురు ఆశా వర్కర్లకు గాయాలయ్యాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే చంద్రశేఖర్ ముదం అరుణ్ లు మాట్లాడుతూ. తమ సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలుపుదామని వెళితే పోలీసుల అత్యుత్సాహం వల్ల ఉద్రిక్తత కి దారితీసిందని అన్నారు. పోలీస్ కంట్రోల్ రూమ్ సీఐ నరేష్ మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించాడని ఇష్టానుసారంగా బూతులు మాట్లాడుతూ దౌర్జన్యం చేశాడని మహిళలను చూడకుండా చేతులు పట్టుకొని లాగేస్తూ తాకుతూ అసభ్యంగా ప్రవర్తించాడని వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 48 గంటలుగా ఆశా వర్కర్లు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు నిరసన తెలిపిన కానీ పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఇప్పుడు మరవడం సరైన పద్ధతి కాదని అన్నారు. వెంటనే ఆశ వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని లెప్రసీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల చలో హైదరాబాద్ కీ పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నరసింహులు సత్యం మోహన్, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇందిర రాజశ్రీ నాయకులు మమత, లావణ్య, గీత, లలిత, ఎల్లారెడ్డి, మంజుల ,అనిత, ప్రమీల, వనిత ,భాగ్యలక్ష్మి, లత ,సుధారాణి ,పద్మ,, గంగమణి ,మణెమ్మ,, యశోద, పుష్ప ,నాగమణి, కామేశ్వరి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టుకు అండగా నిలిచిన ఎస్ఐ మానవీయతకు నిదర్శనం



**వెల్దుర్తి, మార్చి 17 (అఖండ భూమి):** సమాజంలో బాధ్యతాయుతమైన పాత్ర పోషించే జర్నలిస్టులకు అండగా నిలుస్తూ మానవీయ కోణాన్ని చాటిచెప్పారు వెల్దుర్తి ఎస్ఐ నరేష్. ఇటీవల ఐదు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైన సీనియర్ జర్నలిస్టు, (వార్త విలేఖరి) షేక్. అమీర్‌ను ఆయన స్వయంగా కలిసి పరామర్శించారు. అమీర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పిన ఎస్ఐ, ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రయాణాల సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, జీవితం ఎంతో అమూల్యమైనదని పేర్కొన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కుటుంబానికి ఆర్థిక, భావోద్వేగ ఆధారంగా ఉండే వ్యక్తి ఆరోగ్యంగా ఉండటం అత్యంత ముఖ్యమని, కుటుంబ యజమాని క్షేమంగా ఉంటేనే కుటుంబం సంతోషంగా ఉంటుంది అని ఎస్ఐ నరేష్ అన్నారు. ప్రమాదంలో గాయపడిన అమీర్‌ను ఓదార్చి, ఆయన కుటుంబ సభ్యులను కూడా పరామర్శించడం ద్వారా తన మానవీయతను చాటిచెప్పారు. ఈ పరామర్శ పట్ల అమీర్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఆదరణ మరింత ధైర్యాన్ని ఇస్తుందని తెలిపారు. పోలీసుల మానవీయ వైఖరి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# నెయ్యితో ఇలా ఫేస్ ప్యాక్ ట్రై చేయండి బంగారు వర్ణంలో మెరిసిపోవడం పక్కా











ఆహారంలో నూనె కంటే నెయ్యి ఎల్లప్పుడూ మంచిదని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. ఎందుకంటే ఆయుర్వేదంలో కూడా నెయ్యి మంచి ఆరోగ్యకరమైన పదార్ధం పిలుస్తారు. నెయ్యి తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. నెయ్యితో ఆరోగ్యం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన, ప్రకాశించే, మచ్చలేని చర్మాన్ని అందించడంలో కూడా సహాయపడుతుంది. నెయ్యిలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అలాగే విటమిన్లు %ూ, ఐ, జు, ఖ ఉంటాయి. నెయ్యిని ఆహారంలో భాగంగా మాత్రమే కాకుండా.. చర్మానికి అప్లై చేయటం వల్ల కూడా మీరు ఊహించని లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది. ఇంట్లో ఉండే సాధారణ పదార్థలను నెయ్యితో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించుకోవచ్చు. దీనిలో శనగపిండి, నెయ్యి ఫేస్ ప్యాక్ మీ చర్మాన్ని మృదువుగా, తాజాగా మార్చేస్తుంది. రెండు చెంచాల శనగపిండిని రెండు చెంచాల నెయ్యితో కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసి దాదాపు 30 నిమిషాలు అలాగే ఉంచండి. దీని తరువాత చేతులతో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట ఆరిన తరువాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. క్రమంగా మీ ముఖంలో యవ్వనపు కాంతి పెరుగుతుంది.

1 / 5

నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి. నెయ్యి ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. దీనికి మన ఇంట్లో ఉండే పదార్థాలు చాలు. దీనికోసం ఒక గిన్నెలో 2 చెంచాల నెయ్యి, అర చెంచా తేనె కలుపుకోవాలి. ఈ పేస్ట్‌లో చిటికెడు పసుపు కలిపి, ముఖానికి అప్లై చేయండి. ఓ అరగంట బాగా ఆరనివ్వాలి ఆ తర్వాత ఫేస్ వాష్ చేయండి.

2 / 5

మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి. మెరిసే, మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీరు మీ ముఖానికి పాలతో నెయ్యిని కలిపి అప్లై చేసుకోవచ్చు. దీని కోసం అర టీస్పూన్ నెయ్యి, కొద్దిగా పచ్చి పాలు, 2 టీస్పూన్ల శనగపిండి కలిపి మందపాటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి. మీ ముఖం, మెడకు పూర్తిగా అప్లై చేసుకోవాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. అది ఆరిన తర్వాత మసాజ్ చేసి చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగాలి. మీ ముఖంలోని మచ్చలను తొలగించడానికి, ఈ ప్యాక్‌ను వారానికి 1-2 సార్లు అప్లై చేయండి.

3 / 5

ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి. ముఖంలో ట్యాన్ పూర్తిగా తొలగించి మెరిసే చర్మాన్ని పొందడానికి, నెయ్యి, పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. నెయ్యి, పసుపు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి చక్కటి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. దాదాపు 15 నిమిషాల పాటు పూర్తిగా ఆరనివ్వండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడగాలి.

4 / 5

ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా ఈ సమయంలో మీ కళ్ల ప్రాంతంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు ఉంటే.. ప్రతిరోజూ నెయ్యితో మీ ముఖాన్ని మసాజ్ చేయడం ప్రారంభించండి. నెయ్యి ఒక సహజ యాంటీఆక్సిడెంట్, ఇది చర్మ సమస్యలను మూలం నుండి తొలగిస్తుంది. కళ్ళ కింద నల్లటి వలయాలు, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. నెయ్యితో తయారు చేసుకునే ఈ ఫేస్ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

## సింగరేణి సంస్థ భవిషత్తుడకార్మికుల పరిష్కారానికై వినతిపత్రం



**బెల్లంపల్లి మార్చి 17(అఖండ భూమి న్యూస్):** గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)పిలుపు మేరకు మంగళవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జీఎం చర్చల స్థాయి ప్రతినిధి సివి రమణ,పిట్ కార్యదర్శి సృజన గీతిక ఆధ్వర్యంలో కార్మిక సోదర సోదరీమణుల సమక్షంలో "సేవ సింగరేణి"-సింగరేణి సంస్థ భవిష్యత్తు అలాగే కార్మికుల సమస్యల పరిష్కారానికి పలు డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని జనరల్ మేనేజర్ ఎన్.రాధా కృష్ణ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ జనరల్ మేనేజర్ వినతి పత్రంలోని అంశాలను వివరించారు.ముఖ్యంగా మెడికల్ బోర్డు పునురుద్ధరణ,పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రిఫండ్,నియామకాలు చేపట్టిన ఖాళీలు భర్తీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి సృజన గీతిక,జీఎం చర్చల స్థాయి ప్రతినిధి రమణ రావు,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బొమ్మ శ్రీనివాస్,పిట్ కమిటీ సభ్యులు బింగి సత్యనారాయణ,లక్ష్మణ్,జలది, జ్యోతి,తాజుద్దీన్,సుమలత జీఎం ఆఫీస్ సిబ్బంది శ్వేత,హిమబిందు,మాధవి, నవీన,స్రవంతి,శిరీష,లావణ్య,స్వాతి, జ్యోతి,తదితరులు పాల్గొన్నారు...

## ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

సిపిఎం రాష్ట్ర నాయకులు నరసింహ డిమాండ్....



**భువనగిరి మార్చి 17. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నం పట్ల కృష్ణ అధ్యక్షతన జరగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికలలో గెలవడానికి కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు ప్రకటించి, గద్దెనెక్కిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడం లేదని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా, పెన్షన్ల పెంపు, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు నెలకు 2500, నిరుద్యోగ భృతి, దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బందు పథకం, పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా లాంటివి ఏ ఒక్కటి అమలు చేయడం లేదని అన్నారు. వెంటనే ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుకు తగిన నిధులు కేటాయించి, సత్వరమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల నాయకులు మోట ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, మద్దేపురం బాల నరసింహ, జిట్ట అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆకుకూరలు- పాలు- గుడ్లు- పండ్లు తీసుకోవాలి

-వైద్య శిబిరంలో డాక్టర్ మానస సూచన..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆహారంలో ఆకుకూరలు, పాలు, గుడ్లు, పండ్లు తీసుకోవాలని పెర్కిట్లోని దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం (మహిళ ప్రాంగణం) లో శిక్షణ పొందుతున్న అభ్యర్థినులకు సూచించారు. ఆర్మూర్ పట్టణం పెర్కిట్ లోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం (ప్రాంగణం)లో శిక్షణ పొందుతున్న అభ్యర్థినిల కోసం వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గోవింద్ పెట్ వైద్యాధికారిణి మానస, హెల్త్ సూపర్వైజర్ అనసూయ, హెల్త్ అసిస్టెంట్ ఎస్తేర్ రాణి శిక్షణ పొందుతున్న 78 మంది అభ్యర్థిలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆహారంలో ఆకుకూరలు, పాలు, గుడ్లు, పండ్లు తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ వైద్య శిబిరంలో ప్రాంగణం జిల్లా అధికారిని ఇందిరా, ప్రాంగణం సిబ్బంది రాజశ్రీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజా మార్గం.



**ఆలేరు మార్చి 17. (అఖండభూమి న్యూస్):** రాజీమార్గమే రాజా మార్గం అని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజు సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి వి మాధవి లత, ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును సందర్శించి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు, పోలీసు యంత్రాంగంతో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్లో జాతీయ లోక్ అదాలపై సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి ఆర్ అజయ్ కుమార్, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వనమ రాజు, ఉపాధ్యక్షులు తుంగ హరికృష్ణ, కార్యదర్శి చాంద్ పాషా, కోశాధికారి రవికుమార్, న్యాయవాదులు జూకంటి రవీందర్, సీసా శ్రీనివాస్ గౌడ్, కేవీ ప్రసాద్, ఇతర న్యాయవాదులు, ఏపీపీఓ పద్మజ, ఆలేరు సిఐ యాలాద్రి, మోట కొండూరు ఎస్సై అశోక్, గుండాల ఎస్సై ఐ తేజంరెడ్డి, ఆత్మకూరు సిఐ హనుమంతు నాయక్, కోర్టు పోలీసులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ మార్చి 28న జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలకులో అధిక కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో లోకు అదాలతో కోసం ప్రచారం చేయాలని చెప్పారు. ముందస్తుగా సంబంధిత కచ్చిదారులకు నోటీసులు అందజేయాలని అన్నారు. ప్రతిరోజు ఫ్రీ సెట్టింగ్స్ ఏర్పాటు అయ్యాయని ఈ ఫ్రీ సెట్టింగ్స్ ద్వారా కేసులో పరిష్కరించేందుకు వెసులుబాటు అంశం ప్రజలకు చేరవేయాలని సూచించారు.....

## తాగారు పట్టుబడ్డారు 60వేలు కట్టారు

డ్రంక్ అండ్ డ్రైవ్ లో భారీ జరిమానాలు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 17 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, సీఐ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ అండ్ ఫోర్స్ మెంట్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఆరుగురిని పట్టుకొని కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ సరళ రాణి ఒక్కొక్కరికి 10వేల చొప్పున 60వేలు జరిమానా విధించారని సిఐ సత్యనారాయణ గౌడ్ మంగళవారం తెలిపారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మోటార్ వెహికల్ నూతన చట్ట ప్రకారం భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష విధిస్తున్నారని వాహనదారుడు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సీఐ వాహనదారులకు సూచించారు. వాహనం ధ్రువపత్రాలు దగ్గర పెట్టుకోవాలని కోరారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559